

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 110 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 19-04-2026 | పేజీలు :12 | వెల :03/-


బౌలర్లు భళా-చెన్నైకి చెక్ పెట్టిన సన్‌రైజర్స్






- సైనిక సహకారానికి కొత్త దిశ
- ఇరు దేశాల్లో పరస్పర సైనిక మోహరింపుకు అనుమతి
- విమానాలు, యుద్ధ నౌకల వినియోగానికి మార్గం
- రక్షణ రంగంలో వ్యూహాత్మక బంధం బలోపేతం
- భారత్‌రష్యా మధ్య రక్షణ రంగంలో కీలక ముందడుగు

## భారత్ రష్యా రక్షణ ఒప్పందం

భారత్‌రష్యా మధ్య రక్షణ రంగంలో కీలక ముందడుగు పడింది. తాజా ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు పరస్పరం తమ భూభాగంలో గరిష్ఠంగా 3,000 మంది సైనికులను మోహరించుకునే వీలును కల్పించాయి. ఇది సంప్రదాయ రక్షణ సంబంధాలకంటే ముందుకు వెళ్లిన కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఒకేసారి గరిష్ఠంగా 10 సైనిక విమానాలు, 5 యుద్ధ నౌకలను కూడా పరస్పరం వినియోగించుకునే అవకాశం ఉంటుంది. లాజిస్టిక్స్, ఆపరేషనల్ సపోర్ట్, మోహరింపు విధానాలు వంటి అంశాలను కూడా ఈ ఒప్పందం కవర్ చేస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత వ్యవస్థీకృతంగా మారనుంది. భారత్ రష్యా మధ్య ఇప్పటికే బలమైన రక్షణ సంబంధాలు ఉన్నప్పటికీ, ఈ ఒప్పందం వాటిని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. సంయుక్త వ్యాయామాలు, సాంకేతిక మార్పిడి, ఆయుధ వ్యవస్థల అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం మరింత విస్తరించనుంది.అంతర్జాతీయ భద్రతా పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందం వ్యూహాత్మక ప్రాధాన్యతను సంతరించుకుంది. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఇరు దేశాలకు ఇది సహకరించనుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ ఒప్పందం ద్వారా భారత్ తన రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకోగలదని, ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాత్మక స్థానం మరింత దృఢంగా మారుతుందని విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో రష్యాతో ఉన్న సుదీర్ఘ సంబంధాలకు ఇది కొత్త అధ్యాయాన్ని తెరుస్తుందని పేర్కొంటున్నారు.భారత్ రష్యా మధ్య ఇప్పటికే బలమైన రక్షణ సంబంధాలు ఉన్నప్పటికీ, ఈ ఒప్పందం వాటిని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. ఇరు దేశాలకు ఇది సహకరించనుంది.సంయుక్త వ్యాయామాలు, సాంకేతిక మార్పిడి, ఆయుధ వ్యవస్థల అభివృద్ధిలో ఈ భాగస్వామ్యం మరింత విస్తరించనుంది.



- పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొన్నాళ్లుగా హెల్త్ పరంగా తీవ్ర ఇబ్బందులు
- ముఖ్యంగా ఆయన ఎక్కువగా జ్వరం బారిన పడుతున్నట్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి.
- జనసేన పార్టీ అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది.
- అక్కడ వైద్య పరీక్షలతోపాటు ఎం.ఆర్.ఐ. కూడా నిర్వహించారు.

## పవన్ కళ్యాణ్‌కు తీవ్ర అస్వస్థత -సర్జరీ


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొన్నాళ్లుగా హెల్త్ పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆయన ఎక్కువగా జ్వరం బారిన పడుతున్నట్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఆయన శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురవడంతో.. వ్యక్తిగత వైద్యుల సలహా మేరకు వైద్య పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల అనంతరం ఆయనకు సర్జరీ జరిగినట్లుగా.. జనసేన పార్టీ అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేసింది. “ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం ఉదయం తన అధికారులతో పాలనాపరమైన విషయాలపై చర్చిస్తున్న సందర్భంలో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కొద్ది నెలలుగా ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. దీంతో ఆయన వ్యక్తిగత వైద్యుల సలహాతో శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఆసుపత్రికి వెళ్లగా.. అక్కడ వైద్య పరీక్షలతోపాటు ఎం.ఆర్.ఐ. కూడా నిర్వహించారు. ఎం.ఆర్.ఐ. రిపోర్ట్స్‌ను పరిశీలించిన వైద్యులు శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని నిర్ణయించి, శస్త్రచికిత్స చేశారు. వారం నుంచి పది రోజులపాటు విశ్రాంతి తర్వాత ఆయన అధికారిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చని డాక్టర్లు తెలిపారు. అయితే దీర్ఘకాలం తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని, పూర్తి స్వస్థత చేకూరడానికి ఎక్కువ కాలం పడుతుందని డాక్టర్లు తెలిపారు..” అని జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయం తెలిసి.. సినీ, రాజకీయ ప్రముఖులు.. ఆయన త్వరగా కోలుకుని, ఎప్పటిలానే పాలన కొనసాగించాలని కోరుకుంటున్నారు.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కొన్నాళ్లుగా హెల్త్ పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఆయన ఎక్కువగా జ్వరం బారిన పడుతున్నట్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి.

## ఏపీలో ఐఏఎస్ అధికారుల బదిలీ




అమరావతి, ఏప్రిల్ 18 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలనలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి జిల్లా పరిపాలనలో సమర్థత పెంచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన ఈ బదిలీల్లో యువ ఐఏఎస్ అధికారులకు కీలకమైన ఐటీడీఏ, జాయింట్ కలెక్టర్ బాధ్యతలను అప్పగించింది.జిల్లా పరిపాలనలో కీలకమైన రెవెన్యూ, అభివృద్ధి పనులను ఈమె పర్యవేక్షించనున్నారు. చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన దృష్టి సారించనున్నారు. వైశాలి కొత్త బాధ్యత: పార్వతీపురం మన్యం జిల్లా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్. వెనుకబడిన గిరిజన ప్రాంతాల అభివృద్ధి బాధ్యతను ప్రభుత్వం ఆమెకు అప్పగించింది.

## సీబీఎన్ -ఆ పేరే ఒక బ్రాండ్




చంద్రబాబు నాయుడు ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. ఆయనను అర్థం చేసుకోవడం అంటే కేవలం రాజకీయాలను అర్థం చేసుకోవడం కాదు, భవిష్యత్తును ఎలా నిర్మించాలో తెలుసుకోవడం. సాధారణ నాయకులు కాలానికి అనుగుణంగా మారుతారు, కానీ అరుదైన నాయకులు కాలాన్నే మార్చేస్తారు. ఈ కోవకు చెందినవారే చంద్రబాబు. ఆయన నిర్ణయాలు ఈ రోజుకే పరిమితం కావు, రాబోయే తరాల భవిష్యత్తును నిర్మించే దిశగా సాగుతాయి.ఆయన రాజకీయంగా ఎదిగిన విధానం, సాధారణంగా కనిపించే ప్రయాణం కాదు. అది అడుగడుగునా సవాళ్లతో కూడిన ఒక దీర్ఘకాలిక సాధన. ప్రజలతో మమేకమై, పరిపాలనను వారికి చేరువ చేశారు. ప్రతి అంశాన్ని డేటాతో అర్థం చేసుకునే అలవాటు ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా తీర్చిదిద్దింది.

## ‘పరిషత్’ ఎన్నికలకు కసరత్తు



పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిసిపోగా ‘పరిషత్’ ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్న క్రమంలో ఎన్నికల కమిషన్ అకస్మాత్తుగా ఓటర్ జాబితాలపై దృష్టి సారించడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై ఆశావహులకు ఆశలు మొదలయ్యాయి. పల్లెల్లో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలకు సన్నాహాలు మొదలైనట్లు భావిస్తున్నారు.పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిసిపోగా ‘పరిషత్’ ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్న క్రమంలో ఎన్నికల కమిషన్ అకస్మాత్తుగా ఓటర్ జాబితాలపై దృష్టి సారించడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై ఆశావహులకు ఆశలు మొదలయ్యాయి. పల్లెల్లో మరోసారి జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలకు సన్నాహాలు మొదలైనట్లు భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ దిశగానే ఎన్నికల కమిషన్ ఓటర్ జాబి తాల పరిశీలన, సరిచేయడం, మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. 2024 జులై 3న ఎంపీటీసీ, జులై 4న జడ్పీటీసీ సభ్యు ల పదవీకాలం ముగిసింది. దాదాపు రెండేళ్లు దగ్గర పడుతున్న క్రమంలో పంచాయతీ ఎన్నికలతో పాటే పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహిస్తారని భావించారు. పంచాయతీ ఎన్నికల తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడంతో గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ పడడానికి సిద్ధమైన ఆశావహులకు నిరాశ ఎదురైంది.

## జగన్‌కు గొడ్డలి పార్టీ -మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి, ఏప్రిల్ 18:ఐదేళ్లు నిధులు, బిల్లులు ఇవ్వకుండా జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకొని మత్స్యకారుల పొట్ట కొట్టిన వ్యక్తి జగన్ అంటూ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఫిషింగ్ హార్బర్‌లలో ఎస్టిమేట్‌లు పెంచి కమీషన్‌లు కొట్టేశారని ఆరోపించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బతుకే ఒక అరాచకమని విమర్శించారు. ఐదేళ్లు నిధులు, బిల్లులు ఇవ్వకుండా జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకొని మత్స్యకారుల పొట్ట కొట్టిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యానించారు. ఫిషింగ్ హార్బర్‌లలో ఎస్టిమేట్‌లు పెంచి కమీషన్‌లు కొట్టేశారని ఆరోపించారు. తాము శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లను నిర్మిస్తున్నామని.. పూర్తి మౌలిక సదుపాయాలతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేస్తున్నామని మంత్రి చెప్పారు.మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బకొట్టేలా జగన్ తెచ్చిన జీవో నెం.217ను రద్దు చేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు.

## మహిళా బిల్లు వేళ వైసీపీ డ్రామాలు -ఎమ్మెల్యే గౌతు శిరీష



అమరావతి, ఏప్రిల్ 17:2023 ఎన్‌సీఆర్‌బీ నివేదికే జగన్ హయాంలోని అరాచకాలకు సజీవ సాక్ష్యమని ఎమ్మెల్యే గౌతు శిరీష చెప్పుకొచ్చారు. జగన్ రెడ్డి పాలనలో దక్షిణాది రాష్ట్రాలన్నింటి కంటే ఏపీలోనే నేరాలు, ఘోరాలు అత్యధికమన్నారు. మహిళా బిల్లు వేళ వైసీపీ డ్రామాలు చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశమంతా మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంతోషంగా ఉంటే.. ఏపీలో వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారంటూ మండిపడ్డారు. నిన్నటి వరకు విలన్లుగా ఉన్న జగన్ టీం.. ఇప్పుడు తమ మాటలతో జోకర్లుగా నిరూపించుకుంటున్నారంటూ వ్యాఖ్యానించారు. 2023 ఎన్‌సీఆర్‌బీ నివేదికే జగన్ హయాంలోని అరాచకాలకు సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. జగన్ రెడ్డి పాలనలో దక్షిణాది రాష్ట్రాలన్నింటి కంటే ఏపీలోనే నేరాలు, ఘోరాలు అత్యధికమన్నారు.మాజీ మంత్రి విడుదల రజినీ.. టీడీపీపై విమర్శలు చేసే ముందు గత వైసీపీ హయాంలో జరిగిన నేరాల చిట్టా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. జగన్ హయాంలో కులాలు, మతాలకు అతీతంగా ప్రతి వర్గం మీద వైసీపీ దమనకాండ సాగించిందని విమర్శించారు.

## ఆధ్యాత్మిక కేంద్రాల పరిశుభ్రతే లక్ష్యం



**మహానంది, పల్లె వెలుగు**

ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రతే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి లలిత భాయ్ కోరారు.శనివారం నంద్యాల నుండి మహానంది వరకు రోడ్డు ఇరువైపుల ఆమె పరిశీలించారు. నంద్యాల జిల్లాలో ఎక్కువగా పుణ్య క్షేత్రాలు పర్యట ప్రదేశాలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మహానంది మండల పొలి మేర పరిధి నుంచి మహానంది క్షేత్రం వరకు రోడ్డు ఇరువైపుల ఉన్నటువంటి గ్రామాల వద్ద ఎరువు దిబ్బలు తొలగిస్తామని తెలిపారు.ముందుగా గ్రామాల వద్ద రోడ్డు పై ఉన్న ఎరువు దిబ్బల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.ప్రతి 2 కిలోమీటర్లకు ఇద్దరి కూలీల చొప్పున ఉంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట చెత్తను ఏరి ట్రాక్టర్లతో వేరేచోటికి తరలిస్తామని తెలిపారు. ఈమె వెంట పంచాయతీ కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన కొత్త ఓటర్లను చేర్పించాలి



**మహానంది, పల్లె వెలుగు**



18 సంవత్సరాల నుండి అర్హులైన ప్రతి ఒక్కరిని కొత్త ఓటర్లను చేర్పించాలని మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, సర్ జిల్లా కన్వీనర్, సుధాకర్, శ్రీశైలం నియోజకవర్గం సర్, బిఎల్ ఎ-1 పడకండ్ల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు. శనివారం మహానందిలో శ్రీశైలం నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ కార్యశాల, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..బూతు స్థాయి కార్యకర్తలు, సమర్థవంతంగా పనిచేసి దొంగ ఓట్లను తీసివేసేలా, చనిపోయిన, వలస వెళ్లిన ఓటర్లను గుర్తించాలన్నారు.బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని కార్యకర్తలకు వివరించారు. అనంతరం శ్రీశైలం నియోజకవర్గ సర్, బి ఎల్ ఎ 2 , లుగా మోమిన్ షబానా, చింతా నాగేశ్వరరావు , రంగ సాయిరాజ్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు, ప్రభాకర్ రెడ్డి , మహానంది మండల అధ్యక్షుడు, కిరణ్ కుమార్ గౌడ్, నాగరత్నం, మేకల నారాయణ, పడకండ్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారత జనాభా లెక్కల గణాంకాల ప్రారంభం



**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 18):--**



బేతంచర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు జనగణన (2027) లో భాగంగా సూపర్వైజర్లకు మరియు ఇన్యూమరేటర్ల కు మే-1,2026 నుండి -మే-30,2026 వరకు జరిగే గృహముల గణాంకాల లెక్కింపు గురించి ఏప్రిల్ 18, 19, 20 ఈ 3 రోజులు శిక్షణా కార్యక్రమం ఉంటుందని టౌన్ చార్జ్ ఆఫీసర్ హరి ప్రసాద్ తెలియజేశారు. ఇందులో ఫీల్డ్ ట్రైనర్స్ అయినా నాగరాజు మరియు జనార్దన్ సూపర్వైజర్లు ఇన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తీసుకునేలా ప్రోత్సహించాలి







**మహానంది, పల్లె వెలుగు**

చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సాహించాలని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు భవనంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టిక ఆహార విశిష్టతపై ప్రదర్శన నిర్వహించారు.జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ..చిన్న పిల్లల మేధో వికాసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ పోషణ పక్వాడ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.గర్భిణులకు, బాలింతలకు పోషకాహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ 80 శాతం ఉంటుంది కాబట్టి పిల్లలను మొబైల్, టివి స్క్రీన్లు చూడకుండా, వారి దృష్టి కుటుంబ అనుబంధాలు, ఆటల వైపు మళ్లించి పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. ఆత్మకూరు సి పి డి ఓ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ..గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.పోషకాహారంతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు.చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్రెడ్డి, సూపర్వైజర్ రమాదేవి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# రిసర్వే 5వ దశలో రుద్రవరంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు





**కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రికార్డుల సర్వే కార్యక్రమం 5వ దశలో భాగంగా కర్నూలు మండలం రుద్రవరం గ్రామంలో శనివారం గ్రామసభతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరై సర్వే ప్రాధాన్యతపై ప్రజలకు వివరించారు భూమి రికార్డుల సక్రమీకరణ ద్వారా రైతులకు భూ హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో తలెత్తే వివాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు,ఈ సందర్భంగా సర్వే మరియు భూమి రికార్డుల శాఖ ఉప సంచాలకులు మురళీకృష్ణ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పద్ధతులతో జరుగుతున్న ఈ సర్వే ద్వారా ఖచ్చితమైన భూ వివరాలు నమోదు అవుతాయని, ప్రతి రైతు తమ భూమి వివరాలను సరిచూసుకుని అవసరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. మండల సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి, రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ జాకీర్ కూడా సర్వే ప్రక్రియ, దశలవారీ అమలు, ప్రజల సహకారం అవసరం గురించి వివరించారు. గ్రామసభలో వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు భూ సర్వే సమయంలో పాటించాల్సిన నియమాలు, అవసరమైన పత్రాలు, సమస్యల పరిష్కార విధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. రైతులు అడిగిన సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చి స్పష్టతనిచ్చారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని “సర్వే విజయవంతం చేయాలి భూ హక్కులు కాపాడాలి” అనే నినాదాలతో గ్రామమంతా తిరిగారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో సర్వేపై చైతన్యం పెరిగిందని అధికారులు తెలిపారు.

# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర జలం -జీవం





**మున్సిపల్ కమిషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ**

**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఏప్రిల్ 18):-**

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రతినెల మూడవ శనివారం నిర్వహించబడే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, జలం- జీవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని, బేతంచెర్ల పట్టణంలో నగర పంచాయతీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగినదిం. ఈ కార్యక్రమానికి గౌరవ మున్సిపల్ కమీషనర్ డి.హరి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, నీటి సంరక్షణ, పరిశుభ్రత పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించి వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. అనంతరం సాయి ధరణిలో ఉన్నటువంటి సంపు దగ్గర జలదారకి పూజలు చేసి హారతులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మారుతి, వీజూ సోమశేఖర్ , వీజూ- 2 అబ్రహం సూపర్వైజర్లు, వార్డు కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, బ్యాంక్ మేనేజర్లు అంగన్వాడీ వర్కర్లు ఆశ వర్కర్లు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల ద్వారా సమాజంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరిలో బాధ్యతాభావం పెంపొందుతుందని కమిషనర్ హరిప్రసాద్ తెలిపారు.

# కలెక్టరేట్ అవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిసరాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి, సిబ్బందితో కలిసి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెత్తను తడి, పొడి విధంగా వేరు చేసి పారవేయడం అలవాటు చేసుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపుతో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తదుపరి, కలెక్టరేట్ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, పరిపాలన అధికారి శుభాకర్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘ సేవ జీవిత కాల సామాజిక బాధ్యత: డాక్టర్ రవి కృష్ణ




నేషనల్ కంప్యూటర్స్ లో విద్యార్థి వ్యక్తిత్వ వికాస కార్యక్రమం.

పాతిక సంవత్సరాలుగా నేషనల్ కంప్యూటర్స్ విద్యా సేవలు ప్రశంసనీయం: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నేషనల్ కంప్యూటర్స్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ కంప్యూటర్స్ వ్యవస్థాపక చైర్మన్ శ్రీరామ గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని" వ్యక్తిగత విజయం– సామాజిక బాధ్యత"అన్న అంశంపై ప్రసంగించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం చక్కటి ప్రణాళిక రూపొందించుకుని, ప్రణాళిక అమలు చేసి విజయాన్ని అందుకోవాలనే బలీయమైన ఆకాంక్షతో,అకుంఠిత దీక్షతో, సంకల్ప బలంతో, అంకిత భావంతో, క్రమశిక్షణతో, సమయపాలనతో, కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ అనుకున్నది సాధించే దిశలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమిస్తూ,నిరంతర కృషి చేయాలని అన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అని కష్టపడే తత్వం ఉన్నవారు తప్పకుండా విజయాలు సాధిస్తారని. వారు సాధించే వ్యక్తిగత విజయం కేవలం తమకు సంపదలు సమకూర్చే విజయంగా మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే విజయంగా మారినప్పుడే ఆ విజయానికి సార్ధకత లభిస్తుందని అన్నారు. సహాయ పడే తత్వం,అందరూ బాగుండాలనే దృక్పథం కలిగి ఉండాలని, సంఘ సేవ అనేది ఒకరోజు మాత్రం చేసే కార్యక్రమం కాదని అది జీవితకాల సామాజిక బాధ్యత అని అన్నారు. నేషనల్ కంప్యూటర్స్ చైర్మన్ గురుమూర్తి, సీఈవో షణ్ముఖ శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ కంప్యూటర్స్ పట్టణంలో ఉన్న నాలుగు కేంద్రాలలో గత పాతిక సంవత్సరాలుగా దాదాపు 50 వేల మందికి కంప్యూటర్ విద్యలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. లాభాపేక్షతో కాకుండా, విద్యార్థులకు చక్కటి కంప్యూటర్ విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులలో సామాజిక చైతన్యం కలిగించాలనే ఉద్దేశంతో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల నిర్వహణలో భాగంగా డాక్టర్ రవి కృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులలో మంచి స్ఫూర్తిని కలిగించారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణను నేషనల్ కంప్యూటర్స్ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కంప్యూటర్స్ చైర్మన్ గురుమూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ గీత, సీఈవో షణ్ముఖ శ్రీనివాసులతోపాటు శిక్షణ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శివప్రసాద్ జయంతి వేడుకలు -టపాసులతో సందడి




హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 18

ఆలూరు నియోజకవర్గంలో గజ్జేహల్లి గ్రామం శుక్రవారం ఉత్సాహభరిత వాతావరణంలో మార్మోగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్ జన్మదిన వేడుకలను భారీ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొనగా, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముళ్ల నబి రసూల్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలను అంబరాన్నంటించారు. ఈ సందర్భంగా ముళ్ల నబి రసూల్ భావోద్వేగంగా మాట్లాడుతూ, "ఆలూరు అభివృద్ధి దిశగా దూసుకుపోతుందంటే అది ఒక వ్యక్తి కృషి ఫలితం మన వైకుంఠం శివప్రసాద్ నాయకత్వమే ఆ శక్తి. ప్రజల కష్టాలను తనవిగా భావిస్తూ, ప్రతి ఇంటికీ అండగా నిలుస్తూ, పేదలకు ఆశాకిరణంగా మారిన మహానాయకుడు ఆయన. మకుటం లేని మహారాజుగా, ఆలూరు గడ్డపై సింహంలా గర్జిస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించిన మా అన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అని కొనియాడారు.ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వై. నాగి రెడ్డి, పి. హరూన్ భాషా, ముళ్ల షేక్ష, ఎం. మల్లికార్జున, కే. శేఖర్, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# జనగణన క్షేత్ర శిక్షణ పూర్తి సిబ్బందికి మార్గదర్శకాలు



పోరుమామిళ్ల : ఏప్రిల్ 18 (పల్లె వెలుగు)

జనగణన కార్యక్రమంలో భాగంగా శనివారం పోరుమామిళ్ల మండలంలో సిబ్బందికి క్షేత్ర శిక్షణ నిర్వహించారు. ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న జనగణన నేపథ్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏఎస్ఓ సద్దాం ఆధ్వర్యంలో శిక్షకులు జకరయ్య, ఆనందరావు సచివాలయ సిబ్బందికి వివిధ అంశాలపై వివరాలు అందించారు. గృహ గణన సమయంలో ఎదురయ్యే సందేహాలు, సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. మండలంలోని శ్రీ శక్తి భవన్‌లో గత గురువారం ప్రారంభమైన తొలి విడత శిక్షణ శనివారంతో ముగిసింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా సిబ్బందికి అవసరమైన పత్రాలు, సమాచారంతో కూడిన కిట్లను పంపిణీ చేశారు.

# హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాలజిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి. కృష్ణ మోహన్ , జస్టిస్ కె. శ్రీనివాస రెడ్డి గారు, మరియు జస్టిస్ శ్రీ ఎ. హరి హరనాథ శర్మ గారు నందికొట్కూరు టౌన్ నందు అదనపు జె ఎఫ్ సి ఎం కోర్టు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

# సెలవు దినాల్లో సైతం పన్నులు చెల్లించండి : అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

ఆదివారము అన్ని కౌంటర్లు పని చేస్తాయి

ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు సేవలు

వడ్డీపై 50 శాతం, ముందస్తు చెల్లింపులపై 5% రాయితీలు

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :



కర్నూలు నగరపాలకలో సెలవు రోజుల్లోనూ పన్ను చెల్లింపుల కేంద్రాలు తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి, ఖాళీ స్థల, నీటి పన్నులు సులభంగా చెల్లించేందుకు ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ నగరపాలక సంస్థ నూతన, పాత కార్యాలయాలతో పాటు దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయాలు, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయాలు, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయాలు, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయాలు, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చెల్లించే అవకాశం ఉందన్నారు. పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆస్తి, ఖాళీ స్థల, నీటి పన్నులను పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ఏకమొత్తంగా చెల్లిస్తే అసలుపై 5 శాతం రాయితీ లభిస్తుందని, అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలను ఏకమొత్తంగా చెల్లిస్తే వడ్డీపై 50 శాతం రాయితీని వినియోగించుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.

## కడమల కాలువలో చాగంటి పూజలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 18:



ఆధ్యాత్మిక ప్రవచనకర్త,సనాతన ధర్మ ప్రచారకుడు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శనివారం రాత్రి బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని శివనంది ఆలయానికి చాగంటి చేరుకొని ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం శివ నంది ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మద్దిగారి మల్లికార్జున వడ్డె నాగయ్య, ఎల్లయ్య తదితరులు ఉన్నారు. తర్వాత కృష్ణ నంది ఆలయానికి చేరుకున్న చాగంటి కోటేశ్వరరావు అక్కడ కూడా పూజలు నిర్వహించారు. ఆదివారం నంద్యాలలో ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన చాగంటి ముందుగానే నంద్యాల జిల్లాలోని నవనందులను దర్శించుకుని పూజలు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.

## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ దంపతులు ప్రత్యేక పూజలు



పాణ్యం, ఏప్రిల్ 18 పల్లె వెలుగు :

మండలం పరిధిలోని ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో టీటీడీ బోర్డు సభ్యుడు, మాజీ జడ్పీ ఛైర్మన్ మల్లెల రాజశేఖర్ దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం, ప్రతిమ, కంకణ ధారణ చేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు క్రిష్ణయ్య స్వామి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన కొత్త ఓటర్లను చేర్పించాలి



మహానంది, పల్లె వెలుగు



18 సంవత్సరాల నుండి అర్హులైన ప్రతి ఒక్కరిని కొత్త ఓటర్లను చేర్పించాలని మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, సర్ జిల్లా కన్వీనర్, సుధాకర్, శ్రీశైలం నియోజకవర్గం సర్, బిఎల్ ఏ-1 పడకండ్ల నాగేశ్వరరావు లు పేర్కొన్నారు. శనివారం మహానందిలో శ్రీశైలం నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ కార్యశాల, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..బూతు స్థాయి కార్యకర్తలు, సమర్థవంతంగా పనిచేసి దొంగ ఓట్లను తీసివేసేలా, చనిపోయిన, వలస వెళ్లిన ఓటర్లను గుర్తించాలన్నారు.బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని కార్యకర్తలకు వివరించారు. అనంతరం శ్రీశైలం నియోజకవర్గ సర్, బి ఎల్ ఎ 2 , లుగా మోమిన్ షబానా, చింతా నాగేశ్వరరావు , రంగ సాయిరాజ్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు, ప్రభాకర్ రెడ్డి , మహానంది మండల అధ్యక్షుడు, కిరణ్ కుమార్ గౌడ్, నాగరత్నం, మేకల నారాయణ, పడకండ్ల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియా సిమెంట్ ఆధ్వర్యంలో భారీ ఉచిత మెగా వైద్య శిబిరంలో872 మందికి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ







జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సి.జి.ఎమ్ చెవూరి మల్లికార్జున్ రెడ్డి

పల్లె వెలుగు -ప్యాపిలి

ప్రియా సిమెంట్ సంస్థ తన సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజ్ఞప్రియ ఫౌండేషన్ ద్వారా, కర్నూలులోని విశ్వభారతి మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో శనివారం ఏప్రిల్ 18 భారీ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాన్ని ప్రియా సిమెంట్ సి.జి.ఎమ్ చెవూరి మల్లికార్జున్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల గ్రామాలైన రాచర్ల, బోయిన చెరువుపల్లి, నేరేడుచర్ల, లక్ష్మీ తండా, కౌడపల్లి, బూరుగుల, మద్రికుంట తండా, సీతమ్మ తండా, కొమ్మమద్రి శ్రీపురం కాలనీల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మొత్తం 872 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు వచ్చిన రోగులకు విశ్వభారతి ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఉచితంగా ల్యాబ్ పరీక్షలు కూడా నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి ఎండ దృష్ట్యా సంస్థ తరపున మజ్జిగ, మంచినీరు అల్పాహారం ఏర్పాటు చేశారు.అంతేకాకుండా, గ్రామస్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రియా సిమెంట్ డి.జి.ఎమ్ ఆనంద భాస్కర్, పి.ఆర్.ఓ కోటేశ్వరరావు, సి.ఎమ్.ఓ చంద్రమోహన్, ప్రియా సిమెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కుమారన్, విశ్వభారతి ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది ప్రియా సిమెంట్ ప్లాంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సదస్సు పోస్టర్ విడుదల





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 (పల్లె వెలుగు ):

నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్), “1వ అంతర్జాతీయ నానో-పరికరాలు, అధునాతన కంప్యూటింగ్ కోసం అభివృద్ధి చెందుతున్న పదార్థాలపై సదస్సు తన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సదస్సు యొక్క పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేసి ఒక ముఖ్యమైన విద్యా మైలురాయిని చేరుకుంది. ఈ పోస్టర్‌ను శాంతిరామ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ డాక్టర్ ఎం. శాంతిరాముడు అధికారికంగా విడుదల చేశారు.ఆయన నాయకత్వం ఈ సంస్థను విద్యాపరమైన శ్రేష్ఠత మరియు ప్రపంచ భాగస్వామ్యం వైపు నడిపిస్తోంది.ఈ సందర్భంగా ఆయన, విద్యాభివృద్ధి దిశగా సాధించిన ప్రగతికి గాను ఎస్ఆర్ఈసి బృందాన్ని అభినందించడంతో పాటు, అధునాతన పరిశోధన మరియు అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కి చెప్పారు. ఆయన బృందం యొక్క మార్గదర్శక సిద్ధాంతాన్ని ప్రశంసించారు మరియు సాంకేతిక పరిజ్ఞానంలో పరివర్తన రేటుపై దృష్టి పెట్టాలని ఉద్దేశించినట్లు తెలిపారు.ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ వై. అశోక్ కుమార్ కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి, ఈ రోజుల్లో పరిశ్రమకు అనుగుణంగా నాణ్యమైన విద్య యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు, ఆయన ఏఐ-ఆధారిత కార్యక్రమాలు మరియు అంతర్జాతీయ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఐసీనదేమాక్2027 అనేది ఒక ప్రముఖ అంతర్జాతీయ వేదికగా రూపొందించబడింది. దీనికి ఐఈఈఈ హైదరాబాద్ సెక్షన్, ఐఈఈఈ కామ్ సొసైటీ మరియు ఐఈఈఈ సిగ్నల్ ప్రాసెసింగ్ సొసైటీలు సాంకేతికంగా సహ-ప్రాయోజకులుగా ఉన్నాయి. ఇది నానో-పరికరాలు, అధునాతన పదార్థాలు మరియు తదుపరి తరం కంప్యూటింగ్ టెక్నాలజీలలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై చర్చించడానికి పరిశోధకులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మరియు పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చుతుంది. ఈ సదస్సు ఫిబ్రవరి 26 మరియు 27, 2027 తేదీలలో హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించబడుతుంది, దీని ద్వారా భౌతిక మరియు వర్చువల్ భాగస్వామ్యం రెండింటికీ వీలు కలుగుతుంది. వివిధ రంగాలపై దృష్టి సారించే ఈ సదస్సు, నానోటెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెటీరియల్స్ సైన్స్, మరియు అధునాతన కంప్యూటింగ్ సిస్టమ్స్ వంటి రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహించడం, మరియు సహకార పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సదస్సు యొక్క ముఖ్య ఆకర్షణలలో ఒకటి, దీనికి ఐఈఈఈ అందిస్తున్న సాంకేతిక సహ-ప్రాయోజకత్వం. ఇది ఉన్నత ప్రమాణాలతో కూడిన అకడమిక్ కఠినత్వాన్ని మరియు ప్రపంచవ్యాప్త గుర్తింపును అందిస్తుంది. ఆమోదించబడిన మరియు సమర్పించబడిన అన్ని పత్రాలు ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్ డిజిటల్ లైబ్రరీలో ప్రచురించబడతాయి మరియు స్కోపస్‌లో సూచిక చేయబడతాయి, తద్వారా పరిశోధకులు తమ భావజాలాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ సదస్సుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి కూడా ఉంది, దీని ప్రకారం నవంబర్ 2026 నాటికి పత్రాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు.

## నీటి సంరక్షణ మనందరి బాధ్యత: డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

పల్లె వెలుగు -డోన్






నీటి సంరక్షణ మనందరి బాధ్యత అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం డోన్ మండలంలోని యాపదిన్నె గ్రామంలో “వాటర్ పాజిటివ్ ఆంధ్రా“ థీమ్‌తో 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామస్థులతో కలిసి నీటి వనరులకు పూజలు నిర్వహించిన ఆయన, జలహారతి ఇచ్చి నీటి ప్రాముఖ్యతను చాటిచెప్పారు.ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ.. నీరు ప్రకృతి ప్రసాదించిన వరం అని, దానిని వృధా చేయడం అంటే మన భవిష్యత్తును మనం పాడు చేసుకోవడమేనని అన్నారు.ప్రతి పౌరుడు నీటి సంరక్షణను ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, తద్వారా భూగర్భ జలమట్టాలను గణనీయంగా పెంచుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలోని చెరువులు, కాలువలు ఆక్రమణలకు గురికాకుండా ప్రజలే పహారా కాయాలని, పూడికతీత పనుల ద్వారా నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో యువత, మహిళా సంఘాలు ప్రజలు భాగస్వాములు కావాలని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని స్పష్టం చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, స్వర్ణాంధ్ర లక్ష్యం అదేనని ఆయన పేర్కొన్నారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామ అభివృద్ధి పనులను సమీక్షించి, పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జంక్ ఫుడ్ వద్దు -పౌష్టికాహారం ముద్దు







**మహానంది, పల్లె వెలుగు**

పిల్లలకు జంక్ ఫుడ్ వద్దని పౌష్టికాహారం అందించి వారికి ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు భవనంలో మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పౌష్టిక ఆహార విశిష్టతపై ప్రదర్శన నిర్వహించారు.జిల్లా చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనతను తగ్గించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకునేలా ప్రోత్సాహించాలన్నారు.చిన్న పిల్లల మేధో వికాసం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై సమాజంలో అవగాహన కల్పించడమే ఈ పోషణ పక్వాడ ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గర్భిణులకు, బాలింతలకు పోషకాహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ 80 శాతం ఉంటుంది కాబట్టి పిల్లలను మొబైల్, టివి స్క్రీన్‌లు చూడకుండా, వారి దృష్టి కుటుంబ అనుబంధాలు, ఆటల వైపు మళ్లించి పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు. ఆత్మకూరు సి పి డి ఓ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ..గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.పోషకాహారంతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తిరుపాల్రెడ్డి, సూపర్వైజర్ రమాదేవి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలతో ఆటలు మద్యం మత్తులో డ్రైవింగ్‌కు వారం జైలు






**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 18**

మద్యం సేవించి గూడ్స్ వాహనంలో ప్రజలను ఎక్కించుకొని ప్రమాదకరంగా వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు హొలగుంద ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. హాలహర్వి మండలం గుళ్యం గ్రామానికి చెందిన షేక్షావలి అనే వ్యక్తి మద్యం మత్తులో గూడ్స్ క్యారియర్ వాహనాన్ని నడుపుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన హొలగుంద పోలీసులు నిందితుడిని గౌరవ ఆలూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, కోర్టు అతనికి వారం రోజుల రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా హొలగుంద ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ, గూడ్స్ వాహనాల్లో ప్రజలను ఎక్కించుకొని ప్రమాదకరంగా నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే గూడ్స్ క్యారియర్ వాహనాల్లో చెక్క ప్లేట్లు అమర్చి అధిక సంఖ్యలో ప్రజలను తరలించే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కుటుంబాలతో దీక్ష చేస్తామన్న నాయకులు ఎక్కడికి పోయారు



ఆదోని జిల్లా సాధన జె.ఏ.సి నాయకుల నిలదీత.

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని జిల్లా సాధన కోసం154వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మరియు జేఏసీ నాయకులు బండారి హనుమంతు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ బాలన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు మరియు ప్రస్తుత పట్టణ ఇన్చార్జ్ ఎం జగన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి నరసింహులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు విజయరాజు మాదిగ, సాంబగల్ మాజీ సర్పంచ్ ఎస్ బాలరాజు మాదిగ, ఉద్యమ నాయకులు ఘాటుగా స్పందించారు. ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోరాటంలో భాగంగా, గతంలో చేసిన ప్రకటనలను నాయకులు గుర్తు చేశారు నాయకుల వైఖరిపై ప్రశ్నలు గతంలో ఆదోని జిల్లా కోసం కుటుంబంతో కలిసి నిరాహార దీక్షలో కూర్చుంటాం అని ప్రకటించిన నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని జె.ఏ.సి నాయకులు ప్రశ్నించారు. మాట ఇచ్చి తప్పడం సరికాదని, జిల్లా సాధన కోసం చిత్తశుద్ధితో పోరాడాలని వారు డిమాండ్ చేశారు శనివారం జరిగిన 154వ రిలే నిరాహార దీక్షలకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సైన్యం దీక్షా శిబిరంలో కూర్చుని ఆదోని జిల్లా ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక జిల్లా ఏర్పాటు అనివార్యమని వారు స్పష్టం చేశారు ఉద్యమ నాయకత్వం బండారి హనుమంతు ఆధ్వర్యంలో సాగుతున్న ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో, ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పగడాల కోదండ,వై.పి. నాగరాజు సుజ్ఞానమ్మ,దాసరి నరేష్, దాసరి గోవిందు,గుమ్మాల బాలస్వామి, సుభాష్ చంద్రబోస్ రామాంజనేయులు, మాట్లాడుతూ ఆదోని జిల్లా ప్రకటన వచ్చే వరకు ఈ పోరాటం ఆగదని, ఇప్పటికైనా నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని జె.ఏ.సి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హెబ్బటం జి రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్ టౌన్ కన్వీనర్ వన్నెల మణికంఠ మాదిగ, మదిరి హరి మాదిగ, ఉసేనప్ప మాదిగ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రాల పరిశుభ్రతే లక్ష్యం



**మహానంది, పల్లె వెలుగు**

ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రతే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా పంచాయితీ అధికారి లలిత భాయ్ కోరారు.శనివారం నంద్యాల నుండి మహానంది వరకు రోడ్డు ఇరువైపుల ఆమె పరిశీలించారు. నంద్యాల జిల్లాలో ఎక్కువగా పుణ్య క్షేత్రాలు పర్యట ప్రదేశాలు ఎక్కువగా ఉన్నాయని వాటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మహానంది మండల పొలి మేర పరిధి నుంచి మహానంది క్షేత్రం వరకు రోడ్డు ఇరువైపుల ఉన్నటువంటి గ్రామాల వద్ద ఎరువు దిబ్బలు తొలగిస్తామని తెలిపారు.ముందుగా గ్రామాల వద్ద రోడ్డు పై ఉన్న ఎరువు దిబ్బల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.ప్రతి 2 కిలోమీటర్లకు ఇద్దరి కూలీల చొప్పున ఉంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట చెత్తను ఏరి ట్రాక్టర్లతో వేరేచోటికి తరలిస్తామని తెలిపారు. ఈమె వెంట పంచాయతీ కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతే మా లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల





**పల్లె వెలుగు -డోన్**

పల్లె ప్రగతే మా లక్ష్యం అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు.శనివారం ధర్మవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బోర్లు రచ్చకట్టను డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. మెరుగైన రహదారులు, తాగునీటి సౌకర్యాల ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ధర్మవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో మరిన్ని సంస్కరణలు తీసుకువస్తామని, ప్రజల సహకారంతో అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. తమ గ్రామంలో మౌలిక వసతులు కల్పించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, వలసల రామకృష్ణ, శ్రీనివాసులు స్థానిక నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.?

# పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు



**మహానంది, పల్లె వెలుగు**



గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి డి ఏ ఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.శనివారం మహానంది మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే గ్రామ ప్రత్యేక అధికారులు లేదా తమ దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇక్కడ పరిష్కారం కానీ వాటిని జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి అందరూ సమిష్టి కృషి చేయాలని పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు సంజీవ ,భార్గవిలత, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఆటపాటల సందడిలో యాన్యువల్ డే వేడుకలు ఘనంగా




**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 18**

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, 10వ వార్డులో యాన్యువల్ డే కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సరస్వతి పూజను నిర్వహించి కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. చిన్నారులు తమ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకుని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రతిరోజూ పాఠశాలకు హాజరవుతూ మంచి విద్యను అలవర్చుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పలు ఉచిత సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కార్యక్రమం ముగింపులో మండల విద్యాశాఖ అధికారులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల తరఫున ఘనంగా సత్కరించారు.

# ఆల్ఫా పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**ఫీజు కట్టలేదని విద్యార్థులను ఇంటికి పంపించిన యాజమాన్యం.**




**ఆదోని (పల్లె వెలుగు):**

విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి.ఆదోని పట్టణంలో ఆల్ఫా పాఠశాలలో ఫీజు కట్టలేదని విద్యార్థులను ఇంటికి పంపించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి. ఈరోజు సిఐటియు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులను ఫీజులు కట్టలేదని మానసిక ఒత్తిడి గురి చేస్తూ విద్యార్థులను అందరి ముందు అవమానించిన పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న మొత్తంలో బకాయిలు ఉన్నా కఠినంగా వ్యవహరించడం దుర్మార్గపు చర్య విద్యా సంస్థలు వ్యాపార ధోరణి వీడాలని డిమాండ్ చేశారు.

# మహానందిలో చాగంటి కోటేశ్వరరావు పూజలు

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పూజలు నిర్వహించుకున్నారు. శనివారం వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం అర్చకులు స్వామివారి వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు.

# సంతోషమే అసలైన సంపద-నేదునూరి కనకయ్య

**పల్లె వెలుగు:**

మనిషి జీవితం సుఖ దుఃఖాల కలయిక ఆశ ఆశయాలకోసం నిరంతరంశ్రమిస్తూ లక్ష్య సాధనకు ముందుకు సాగుతూ అనేక సవాళ్లల్లోసమస్యల్లో కూరుకుపోతుంది మనిషి జీవితం సమస్యల వలయం అసంతృప్తి ఆందోళన మనిషి జీవితాన్ని శాసిస్తున్నాయి.తృప్తి లేని మనసుకి ఎన్ని ఉన్నా తక్కువే ఆశ చావని వాడికిలోకమంతాచీకటేపచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగా కనపడుతుందికష్టాలను ఇష్టాలుగా మార్చుకునే వానికివిజయాలు సిద్ధిస్తాయిపెదవిపై చిరునవ్వు పదిమందిని కలుపుతుంది పరోపకారం ప్రగతిశీలత నిన్ను చరిత్రలో నిలుపుతుందిసంతోషం అంగడిలో దొరికే వస్తువు కాదు అది మనసు అంతరంగంలో విరిసే ఒకసుమపరిమళంఆరోగ్ మే మహా భాగ్యం సంతృప్తియే సంపద దానికి సంతోషమే మూలం పంచుకుంటే పెరిగేదిదాచుకుంటే తరిగేదిసంతోషమే సామాజిక పెన్నిధి కావాలి సంతృప్తియే సమాజ సంపద కావాలినిజమైన ఆనందం మన ఆలోచన సరళి మీదనే ఆధారపడి ఉంటుంది పాజిటివ్ ఆలోచనలు ప్రగతి పథానికి మార్గాలు మనిషి ఉన్న దానితో సంతృప్తి చెందడమే అసలైన విజయం డబ్బు కన్నా ప్రేమ స్నేహం పంచుకునే జ్ఞాపకాలేమనిషి



జీవితాన్ని సుసంపన్నం చేస్తాయి నిజమైన స్నేహం ఒక చందన వృక్షం లాంటిదిచుట్టూ ఉన్న వారికి చల్లని పరిమళాన్నిపంచుతుంది.చిన్నపాటి త్యాగంలోనే ఉన్నది ఆనందంసంతోషాన్నిగుప్పెట్లోదాచుకోకు అది గాలిలో కలిసే అత్తరు లాంటిదిఎంత పంచితే అంతగా నీజీవితం అందమైన నందన వనంలాగా వెలిగిపోతుంది సంతోషం ఒక సుమ పరిమళం అది నువ్వొక్కడివే దాచుకోలేవు.నలుగురికి ఆ పరిమళాన్ని పంచుతుంటే తెలియ కుండానే నీ మీద కూడా కొన్ని చుక్కలు పడతాయి.నీ జీవితం కూడా సువాసనలతో నిండిపోతుంది.లోకమనే బృందావనంలో సంతోషం ఒక విరిసిన పువ్వు సంతోషపరిమళాన్నిపంచుదామనే చేసే ప్రయత్నంలో నీకు కొంత పరిమళం అంటుకుంటుంది.కన్నీటిని తుడిచే స్నేహ హస్తం కావాలన్నా కష్టాల్లో ఓదార్పు మాట కావాలన్నానీవు ఇచ్చే ప్రేమే కవచమై నీ జీవితాన్ని పరిమళం చేస్తుంది.చిన్నారులకుసంతోషకరమైన బాల్యం అందించడానికి తల్లి తండ్రులు చేసేప్రయత్నంలోవారు జీవితాలను సంతోషమయం చేసుకుంటారుసంతోషం అనేది పరిమళం వంటిది పరులకు పూసేటపుడు మనకు తెలియకుండానే మనపైపడి గుబాళింపును అందిస్తుంది.అదే విధంగా ఇతరులకు పంచే ప్రేమ ఆనందం ఆహ్లాదాన్ని మనసుకు హాయిని ఇస్తాయి.పూరి గుడిసెలో ఉన్న పొంగిపొర్లే సంతోషం ఉంటే అదే అసలైన సామ్రాజ్యమై విలసిల్లుతుంది మానసిక ఆరోగ్యమే అసలైన భాగ్యం సంపాదన కోసం సమయమంతా జరిగిపోయి వయసంతా తరిగిపోయి జవజీవాలు ఉడిగిపోతే మనిషికిఆనందాన్ని అనుభవించే క్షణాలుఏవి?మనిషి ప్రశాంత జీవితం వజ్రాల రాశు లకన్న మిన్న పెంచుకుంటే ఆశలు తీరని దాహం పంచుకుంటే సంతోషం తరగని లాభంసంతోషం మూడు పువ్వులు అరవై కాయలై వర్ధిల్లాలి.సంతోషమే జీవనశైలిగా బతుకు బండి సాగాలిసంతోషం సందడి సంబరాలుఅంబరాన్ని తాకితే ఆందోళన అంతమై హింసా రహిత సమాజ నిర్మాణంలో క్రియా శీల భాగస్వామ్యంతో మనిషి జీవన సాఫల్యతకు ఉద్యమించాలి. **నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం రచయిత కాలమిస్ట్ కరీంనగర్.**

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం








**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చేపట్టిన ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ వాల్మీకి పార్థసారథి ఆదేశాల మేరకు బావాజీ పేట రెండవ వార్డ్ చౌదరి బావిలో పరిశుభ్రత, సుస్థిర అభివృద్ధి మరియు ఆరోగ్యకరమైన వాతావరణం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఒక ఆదర్శ రాష్ట్రంగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. ప్రతి నెల 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం ఉద్యమ స్ఫూర్తితో పర్యావరణ హితమైన ఉత్పత్తులు, జల సంరక్షణ ("జలధార – జలహారతి") వంటి అంశాలపై కూడా ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శ్రద్ధ కార్యక్రమం చేయడం జరిగినది. మున్సిపల్ కమిషనర్ నయూం భాష, డి ఈ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ సందీప్, మున్సిపల్ శానిటర్ సిబ్బంది, ఏవి సురేష్ మాజీ కౌన్సిలర్ బిజెపి కర్నూలు జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు, నార్త్ పట్టణ అధ్యక్షులు వాల్మీకి మహదేవ్, బిజెపి నాయకులు చంద్ర, వాల్మీకి బంక ముని, టిడిపి నాయకులు తిమ్మప్ప, కూటమి నాయకులు పాల్గొనడం జరిగినది.

# ప్రకృతి వ్యవసాయం లాభదాయకం




**మండల వ్యవసాయ అధికారి సుధాకర్.**





**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని మండలం పెద్ద హరివాణం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర రెడ్డి పొలంలో ఒక ఎకరా పొలంలో పిఎండిఎస్ (ప్రీ మాన్సూన్ డ్రైవ్ సోయింగ్) పద్ధతి అమలు చేయబడినది ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ, ఈ పద్ధతిలో పండించే పంటను 40 రోజులకు పశుగ్రాసంగా వినియోగించుకోవడంతో పాటు, పంట వేర్లు నేలలో కలసి కంపోస్ట్‌గా మారి భూసారం పెరుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులకు అనుకూలంగా ఉండే విధానమని తెలిపారు. అంతర పంటల ద్వారా అదనపు లాభాలు పొందవచ్చని, పురుగు మరియు తెగుళ్ల నియంత్రణకు సహజ పద్ధతులను ఉపయోగించాలని రైతులకు సూచించారు. రసాయన పురుగుమందుల వినియోగం వల్ల భూమి నిస్సారమైపోవడంతో పాటు, మన ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల బీజామృతం, ఘనజీవామృతం, ద్రవజీవామృతం, కషాయాలు వంటి సహజ పదార్థాలను ఉపయోగించి పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారాన్ని కాపాడుతూ, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించవచ్చని, ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని డివిజన్ మాస్టర్ ట్రైనర్ నగేష్, ఏఈఓ సతీష్, ఎంపీఈవో అయ్యన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్మీదేవి, రాజు, నారాయణ, మల్లికార్జున మరియు రైతులు పాల్గొన్నారు.

# విహెచ్ పీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన










**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 18 (పల్లె వెలుగు ):**

మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ లో ఉన్న సాఫ్ట్వేర్ కంపెనీలో లవ్ జిహాద్ పేరుతో వ్యవస్థీకృతంగా హిందూ అమ్మాయిలని టార్గెట్ చేసుకొని మతమార్పిడులు చేసిన సంఘటన భారతదేశంలోని హిందూ సమాజాన్ని కుదిపివేసింది. ఈ సందర్భంగా విహెచ్ పీ నంద్యాల నగరంలో నిరసన ప్రదర్శన చేస్తూ డిఎస్పీ కి వినతి పత్రం అందజేశారు. అమ్మాయిలు లవ్ జహాత్ బారిన పడకుండా తల్లిదండ్రులు అమ్మాయిలకు తగు సూచనలు చేయాలని అధ్యక్షులు బుగ్గన చంద్రమౌళి తెలిపారు. అమ్మాయిలకు సరైన వయసులో పెళ్లి చేయడం వల్ల నష్ట నివారణ చేసుకోవచ్చని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ధన్ రెడ్డి రాష్ట్ర బజరంగ్దళ్ కన్వీనర్ పోలేపల్లి సందీప్ జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ సమతం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# సమస్యపై నేరుగా చర్యలు గ్రామంలో పరిశీలన

**చెరువుల పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈ మనోహర్**



**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 18**

గ్రామంలో నీటి కలుషితంపై వచ్చిన వార్తలకు స్పందించిన కర్నూలు జిల్లా ఆర్డబ్ల్యూఎస్సీ ఎస్ ఈ మనోహర్ శుక్రవారం సాయంత్రం గజ్జహల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువులు, నీటి వనరులను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. చెరువుల్లో నీటి నాణ్యత, శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించాలంటూ ఆర్డబ్ల్యూఎస్ రామణిల, పంచాయతీ కార్యదర్శి నాగరాజును ఆదేశించారు. అలాగే కలుషిత సమస్యలు తలెత్తకుండా చెరువుల వద్ద పరిశుభ్రతను కట్టుదిట్టంగా పాటించాలని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్సీ ఎస్ ఈ ఆదేశాల మేరకు గ్రామంలో చెరువు చుట్టూ ఉన్న గడ్డి మొక్కలను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు.

# అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి ని దర్శించుకున్న: మాజీ ఎమ్మెల్యే గంగుల







**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 18 పల్లె వెలుగు**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామిని మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి దర్శించుకున్నారు. శనివారం నాడువారు అహోబిలం చేరుకోగానే వైకాపా సీనియర్ నాయకులు కార్యకర్తలు, గంగుల అభిమానులు స్వాగతం పలికారు. అనంతరం ఎగువ, దిగువ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఆయనకు ఆలయ ప్రధానార్చకులు శ్రీ వేణుగోపాలన్ శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వైకాపా నాయకులునాసారి వెంకటేశ్వర్లు, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా స్థాయిలో పదవులు పొందిన నాయకులు

**పాణ్యం ఏప్రిల్ 18 పల్లె వెలుగు :**



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం నాయకులకు జిల్లా స్థాయిలో పలు కీలక పదవులు. జిల్లా స్థాయిలో పదవులు వచ్చినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్ రెడ్డి ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి అలాగే జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సద్దల చంద్రశేఖర్ రెడ్డి కార్యదర్శి బాలుడు వీరితోపాటు మండల స్థాయిలో పదవులు పొందినటువంటి నాయకులు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మరియు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు కాటసాని నరసింహారెడ్డి గారినికలిసి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వరెడ్డి , కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు శివారెడ్డి,రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నాగేంద్ర పాల్గొనారు.

# అగ్నిమాపక వారోత్సవాలు: పోరుమామిళ్లలో ఫైర్ సేఫ్టీ డెమో అప్రమత్తతే ప్రాణ రక్షణ





**పోరుమామిళ్ల ఏప్రిల్ 18 (పల్లె వెలుగు)**

వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం పట్టణంలోని ఎస్సార్ పెట్రోల్ పంపు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ పరిసరాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, వాటిని ఎలా నియంత్రించాలి అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ఇచ్చారు. పెట్రోల్, డీజిల్ వంటి సులభంగా మంటలు వ్యాపించే పదార్థాల అగ్ని ప్రమాదాలను సాధారణ నీటితో ఆర్పడం ప్రమాదకరమని, ఫోమ్ ఆధారిత ఫైర్ ఎక్స్టింగ్విషర్లను ఉపయోగించడం అవసరమని సిబ్బంది వివరించారు. ముఖ్యంగా (ఏ ఎఫ్ ఎఫ్ ఎఫ్) ఫోమ్ ద్వారా మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావచ్చని ప్రదర్శించారు. అలాగే ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా సరైన చర్యలు తీసుకుంటే ప్రాణనష్టం, ఆస్తి నష్టం తగ్గించవచ్చని అధికారులు సూచించారు. ప్రజలు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆఫీసర్ ఎస్ గురయ్యా, డిఓపి యం సిద్దయ్య, సీనియర్ ఫైర్ మాన్ షేక్ సుభాన్, (ఎఫ్ ఎం) ఎల్ మల్లికార్జున్ రెడ్డి, ఎల్ ఎఫ్ ఎం ప్రసాద్, డి శ్రీను, పి రవీంద్ర. పెట్రోల్ పంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలో శిల్పా రవి రెడ్డి.. పూల పండ్ల వ్యాపారులతో ఆత్మీయ కలయిక





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పూల పండ్లవ్యాపారస్తులతో ఈరోజు కాసేపు ఆత్మీయంగా మాట్లాడుతూ అందరితో కలిసి టీ తాగారు. ప్రజల మధ్యలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారికి అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అక్కడికి రావడంతో అక్కడ ఉన్న వారందరూ సంతోషంగా ఆప్యాయంగా పలకరిస్తూ వారి షాపుల దగ్గరకు తీసుకువెళ్లి వారి సమస్యలను వివరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, నంద్యాల జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మునయ్య, జాకీర్ హుస్సేన్,కిరణ్ కుమార్, వైసీపీ నాయకులు పూల శీను, దండే సుధాకర్, దాదా, మరియు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ సరుకులు ఇంటికే

**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 18 (పల్లె వెలుగు)**



ఎండలు మండుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు బయటకువచ్చేందుకు జంకుతున్నారు. వేసవి కారణంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరు శాతం తగ్గింది. చెర్లబూత్కూర్ అంగన్వాడీ కేంద్రలో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న అంగన్వాడీ టీచర్ ఎండలు మండుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు బయటకువచ్చేందుకు జంకుతున్నారు. వేసవి కారణంగా అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల హాజరు శాతం తగ్గింది. గర్భిణిలు, బాలింతలు తప్ప అంగన్వాడీ కేంద్రాలకు ఎవ్వరూ రావడం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లబ్ధిదారులకు అంగన్ వాడీ సరులును ఇంటికే పంపించాలని నిర్ణయించింది. మే 1 నుంచి 31వ తేది వరకు ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. జూన్ 1 నుంచి యథావిధిగా కేంద్రాలను ప్రారంబించనున్నారు. కరీంనగర్ అర్బన్ పరదిలో 107, కరీంనగర్ రూరల్ మండలంలో 19 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ప్రతీ రోజు ఉడకబెట్టిన గుడ్లు, బాలామృతం, పాలు, మురుకులు, అన్నం పప్పుతో కూడిన పోషకాహారం అందిస్తారు. ప్రస్తుతం ఎండలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.

## మహిళా సాధికారతకు,పరిపాలనా బలానికి ప్రాతినిధ్య విస్తరణ అవసరం

**-బీజేపీ నాయకులు గంగుల ఫణి కృష్ణారెడ్డి**

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 18 పల్లె వెలుగు**



-భవిష్యత్ నియోజకవర్గాల విస్తరణతో మహిళా రిజర్వేషన్ ప్రభావం పెరుగుతుంది పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ మరియు పరిపాలనా పునర్వ్యవస్థీకరణపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో బీజేపీ నాయకులు గంగుల ఫణి కృష్ణ రెడ్డి సమగ్ర దృష్టికోణాన్ని వ్యక్తం చేశారు. ఆయన శనివారం మాట్లాడుతూభారతదేశ పరిపాలనా వ్యవస్థ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతూ వచ్చిందని, చిన్న రాష్ట్రాల ఏర్పాటు, జిల్లాల విభజన, స్థానిక సంస్థల విస్తరణ ప్రజలకు చేరువ కావడమేనని ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గాల విస్తరణ అవసరమైన చోట పరిపాలనా విభజనను ప్రజాస్వామ్య విస్తరణలో భాగంగా చూడాలని అన్నారు.మహిళా రిజర్వేషన్లను ప్రస్తావిస్తూప్రస్తుతం 543 స్థానాల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తే సుమారు 181 మహిళా ఎంపీలు మాత్రమే ఉంటారన్నారు. భవిష్యత్తులో 750-900 స్థానాల విస్తరణ తర్వాత అదే రిజర్వేషన్ అమలు చేస్తే 250300 మహిళా ఎంపీలు ఉండే అవకాశం ఉందని వివరించారు. అలాగే, బీజేపీ మరియు దాని మిత్రపక్షాల్లో ఇప్పటికే మహిళల ప్రాతినిధ్యం గణనీయంగా ఎక్కువగా ఉండటం వారి కట్టుబాటును సూచిస్తుందన్నారు. నియోజకవర్గాల విస్తరణ ద్వారాప్రజలకు నాయకుల చేరువ పెరుగుతుందని పరిపాలనా భారం తగ్గడంతో పాటు బాధ్యతాయుత పాలన మెరుగుపడుతుందని తెలిపారు దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా ఈ సంస్కరణలను విస్తృత దృష్టితో పరిశీలించాలని గంగుల ఫణి కృష్ణారెడ్డి అన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్








**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికా రులకు కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కర్నూలు ఎస్పీ ఆదే శాలు జారీ చేశారు. వాహనదా రులు రహదారి భద్రత నియమా లు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివా రణ సాధ్యమవుతుందని తెలిపా రు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసు స్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్ర త , ట్రాఫిక్ నిబంధనల పై సమావే శాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త లు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చి తంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయ రాదని తదితర రోడ్డు భద్రత ప్రా ముఖ్యతల పై ప్రజలకు అవగా హన కల్పించారు. 2026 జనవరి 1 నుండి ఏప్రిల్ 17 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ క్రింది విధంగా ఓవర్ స్పీడ్ చేసిన 2,629 మంది పై హెల్మెట్ లేకుండా వాహ నం నడిపిన 2,322 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 635 మంది పై ఈ - చలాన్ జరిమా నాలు నమోదు చేశారు. 2,631 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 5,121 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ తెలిపారు.

## ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర




**పల్లెవెలుగు కర్నూలు క్రైమ్.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మూడో శనివారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు , సిబ్బంది కలిసి స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీ సు అధికారులు, సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్లు, కార్యాల యాల పరిసరాలను శుభ్రపరి చారు. చెత్తాచెదారాలను తొలగిం చడం, శుభ్రపరచడం, పిచ్చిమొ క్కలను తొలగించడం వంటి చర్య లు చేపట్టారు. స్వచ్ఛతతో ఆరో గ్యం సాధ్యమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పోలీసు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళల భద్రత మనందరి భాధ్యత











**బాలికల చదువును ప్రోత్సహించండి**

**బాల్య వివాహాలను అడ్డుకోండి**

**డిఎస్పీ భార్గవి**

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 18**

నందవరం గ్రామంలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం. కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సబ్‌డివిజన్ పరిధిలోని నందవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నందవరం పట్టణంలో మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ మరియు బాలికల విద్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, నందవరం ఎస్సై తిమ్మారెడ్డి మరియు శక్తి టీం సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ... సమాజంలో మహిళలు సురక్షితంగా ఉండే వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మహిళలపై వేధింపులు, హింస వంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, బాలికల భవిష్యత్తును దెబ్బతీసే అంశమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ కుమార్తెల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, చిన్న వయసులో వివాహం చేయకూడదని సూచించారు. వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశమున్నందున గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు అయిన మాట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సీఐ చిరంజీవి మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి సమాజ పురోగతికి కీలకమని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం నివారించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భార్గవి, రూరల్ సీఐ చిరంజీవి, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, ఎస్సై తిమ్మారెడ్డి , ఎంపీడీవో పై పుల్లయ్య, డిప్యూటీ తాసిల్దార్ మహేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు, జిల్లా మాజీ జెడ్పి వై చైర్మన్ పుష్పావతి , పంచాయతీ సెక్రటరీలు, గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ శాంతి విశ్వ శాంతి -బసవ జయంతి వేడుకలు

**వీర శైవ లింగాయత్ చైర్ పర్సన్**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 18**



ఎమ్మిగనూరులో ఏప్రిల్ 20 న సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్ ఇంటి ఆవరణలో జరగబోవు 'సర్వ శాంతి-విశ్వ శాంతి' ఆధ్యాత్మిక వేడుకలు అభినందనీయమని రాష్ట్ర వీరశైవ లింగాయతి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ తుల్జాపూర్ స్వప్న గారు పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి హిందువులో బసవతత్వం గురించి అవగాహన పెరగాలని అందరూ ధర్మం వైపు నడవాలని పేర్కొన్నారు. అదే విదంగా ఏప్రిల్ 20 న జరగబోవు బసవన్న ర్యాలీను హిందూ మరియు వీర శైవ బంధువులందరూ పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

## ఉద్యోగులు సంఘటితంగా ఉండాలి

**జిల్లా నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక**

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 18 పల్లె వెలుగు**



ఉద్యోగులు సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు బింగి సురేష్, అభిషేక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వెటర్నరీ, యానిమల్ హస్బెండ్రీ డిపార్ట్‌మెంట్‌లో పని చేసే నాన్ గెజిటెడ్ వెటర్నరీ ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి రావాల్సిన బెనిఫిట్స్ ను సాధించాలన్నారు.జిల్లా నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎస్ కె.సత్తార్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏ.సురేంద్ర చారి,సెక్రటరీగా టీ.మురళి, కోశాధికారిగా పి.నరసింహారావు, ఉపాధ్యక్షులుగా కెఎస్ఎస్. పద్మ, టి.హుస్సేన్, ఎన్.కరుణాకర్ రెడ్డి, బి.ప్రశాంతి, డి.రవి, జాయింట్ సెక్రటరీలుగా సిహెచ్ నిస్సి జాయ్,వి.శరత్, ఎస్.రాజశేఖర్, ఎస్ కె.అబ్దుల్ లతీఫ్, ఈ.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.రాజు, సభ్యులుగా జి.రమణ, పి.ప్రమీల, ఏ.భాస్కరరావును ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి సుదర్శన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఎస్.కె జానిమియా, జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, అసోసియేట్ అధ్యక్షులు ఆకాష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో అర్ధరాత్రి 'జేసీబీ' అరాచకం: ఆసుపత్రిపై దాడి









**నర్సును చితకబాది.. రెండు తులాల బంగారం దోచుకెళ్లిన దుండగులు -ఏ1 చెన్నప్ప రెడ్డి, ఏ2 జోజి రెడ్డిలపై కేసు నమోదు పరారీలో నిందితులు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగరం నడిబొడ్డున అర్ధరాత్రి పూట రౌడీయిజం రాజ్యమేలింది. చిల్డ్రెన్స్ పార్క్ సమీపంలోని ఎం.హెచ్ ఆసుపత్రి సాక్షిగా అరాచక శక్తులు జేసీబీలతో విరుచుకుపడ్డాయి. ఆసుపత్రిని ఖాళీ చేయించాలనే దురుద్దేశంతో సాగించిన ఈ విధ్వంసకాండలో ఒక మహిళా నర్సుపై అమానుషంగా దాడి చేసి, ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని లాక్కెళ్లడం నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. అసలేం జరిగిందంటే? పోలీసుల కథనం ప్రకారం.. కర్నూలు టౌన్ ఇన్కమ్ ట్యాక్స్ కార్యాలయం పక్కనే ఉన్న ఎం.హెచ్ ఆసుపత్రి భవనంపై నిందితులు కన్నేశారు. ఎలాగైనా ఆసుపత్రిని ధ్వంసం చేసి ఖాళీ చేయించాలనే కుట్రతో 1 చెన్నప్ప రెడ్డి, జోజి రెడ్డిలు మరికొంతమందిని ఉసిగొల్పారు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి (ఏప్రిల్ 17న) సుమారు 12:30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు జేసీబీతో ఆసుపత్రిలోకి అక్రమంగా చొరబడ్డారు. మహిళా నర్సుపై కర్రలతో దాడి.. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న విద్యానగర్‌కు చెందిన వాకిటి స్వర్ణలత (47) అనే నర్సును దుండగులు అడ్డుకుని కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. గాయాలతో ఆమె విలవిల్లాడుతుండగానే, దుండగులు ఆమె వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌తో పాటు రెండు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. ఆసుపత్రిలోని విలువైన వస్తువులను ధ్వంసం చేస్తూ అక్కడ బీభత్సం సృష్టించారు. పోలీసుల కొరడా.. బాధిత నర్సు ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు. ప్రధాన నిందితులుగా భావిస్తున్న చెన్నప్ప రెడ్డి, జోజి రెడ్డితో పాటు ఈ దాడి వెనుక ఉన్న సూత్రధారులపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. "చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదు. అర్ధరాత్రి పూట జేసీబీలతో వచ్చి విధ్వంసం సృష్టించడం, మహిళా సిబ్బందిపై దాడి చేయడం అత్యంత దారుణం. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టం, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది." సీఐ, టౌన్ పోలీస్ స్టేషన్, కర్నూలు. ప్రస్తుతం నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# పట్టణ పారిశుధ్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సిద్ధం కావాలి - అధికారులకు కలెక్టర్ ఆదేశం.**

**ప్లాస్టిక్ నిషేధంపై కఠిన అమలు అవసరం.**

**ఇంటింటికీ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల పట్టణంలో పారిశుధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ స్పెషల్ అధికారి జి. రాజకుమారి స్పష్టం చేశారు. శనివారం రాత్రి మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ అధికారులతో సంపూర్ణ పరిశుభ్రత చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మున్సిపల్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడం కోసం సమగ్ర కార్యాచరణ అవసరమని తెలిపారు. ముఖ్యంగా చెత్త కుప్పలు తొలగింపు, మురుగు కాల్వల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా క్రమబద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నిషేధంపై కఠినంగా వ్యవహరించాలని, దాని దుష్ప్రభావాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రాబోయే స్వచ్ఛ సర్వేక్షణ్‌ను దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రణాళిక రూపొందించి, పట్టణాన్ని మెరుగైన స్థాయికి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటికీ చెత్త సేకరణ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, తడి మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని కచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు వంటి బల్క్ వ్యర్థ ఉత్పత్తిదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా వాహనాల సామర్థ్యం, సిబ్బంది లభ్యత, వయోపరిమితి దాటిన కార్మికుల స్థానంలో కొత్త సిబ్బంది నియామకం వంటి అంశాలపై సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. డోర్-టు-డోర్ చెత్త సేకరణలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న తోపుడు బండ్లు సరిపోవడం లేదని, వాటి స్థానంలో ఆటోలు ఏర్పాటు చేస్తే అయ్యే వ్యయంపై సమగ్ర నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కమర్షియల్ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో కూడా చెత్త సేకరణను అమలు చేసే అంశంపై పరిశీలన చేయాలని సూచించారు. అలాగే మహిళా సంఘాల భాగస్వామ్యాన్ని పెంచి, ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించడంతో పాటు సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# 'నేనే రాజు.. నేనే మంత్రి..' అదే నిజమా

**ఢిల్లీ, ఏప్రిల్ 18 పల్లె వెలుగు**

'ఓరి పొట్టోడా! నీకు ఉంటుందీ'... అని రాజకీయ ప్రత్యర్థులు చులకనగా మాట్లాడితే మాట్లాడి ఉండవచ్చుగాక! 'నేను పొట్టివాడిని అయితే అయి ఉండవచ్చునుగానీ గట్టివాడిని' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన నాయకత్వంలో జరుగుతున్న ప్రతి ఎన్నికలో రుజువు చేసుకుంటున్నారు. తాజాగా జరిగిన మునిసిపల్ ఎన్నికల్లోనూ తన సత్తా చాటుకుంది కాంగ్రెస్ పార్టీ. స్థానిక ఎన్నికలు ఎక్కడ జరిగినా అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు రావడం సహజం! సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు స్థానిక ఎన్నికల ఫలితాలు ప్రామాణికం కాదు. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, వైసీపీలు ఘన విజయం సాధించాయి. రెండు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలైన కాంగ్రెస్, తెలుగుదేశం కోలుకుంటాయా? అన్న సందేహాన్ని రాజకీయ విశ్లేషకులు వెలిబుచ్చారు. కాలం గిర్రున తిరిగి సార్వత్రిక ఎన్నికలు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లోనూ అధికార పార్టీలు చతికిలపడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో



వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో వెల్లడైన మునిసిపల్ ఎన్నికల ఫలితాలు మూడేళ్ల తర్వాత జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రతిఫలిస్తాయని భావించలేం! అయితే అదే సమయంలో ఈ ఫలితాలను తేలికగా తీసిపారేయకూడదు. 'అధికారంలో ఉండి కూడా 90శాతం స్థానాలను గెలుచుకోలేకపోతే అదొక గెలుపా?' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేలికగా తీసిపారేసి ఉండవచ్చును గానీ, కాంగ్రెస్ గెలుపునకు ప్రాధాన్యం ఉంది. ఐదేళ్ల క్రితం స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగినప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉంది. రెండు రాష్ట్రాల్లోనూ అధికార

పార్టీలు చతికిలపడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో వెల్లడైన మునిసిపల్ ఎన్నికల ఫలితాలు మూడేళ్ల తర్వాత జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ప్రతిఫలిస్తాయని భావించలేం! అయితే అదే సమయంలో ఈ ఫలితాలను తేలికగా తీసిపారేయకూడదు. 'అధికారంలో ఉండి కూడా 90శాతం స్థానాలను గెలుచుకోలేకపోతే అదొక గెలుపా?' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేలికగా తీసిపారేసి ఉండవచ్చును గానీ, కాంగ్రెస్ గెలుపునకు ప్రాధాన్యం ఉంది. ఐదేళ్ల క్రితం స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగినప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉంది. అప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ఏడాది తర్వాత మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అయినా బీఆర్ఎస్ 90శాతం స్థానాలను గెలుచుకోలేదు. మొత్తం 120 మునిసిపాలిటీలకుగాను 81 బీఆర్ఎస్ గెలుచుకుంది.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 116 మునిసిపాలిటీలకుగాను 74 మునిసిపాలిటీలను కైవసం చేసుకుంది. అప్పట్లో ఏడాది తర్వాత ఎన్నికలు జరగగా, ఇప్పుడు రెండేళ్ల తర్వాత జరగడం విశేషం.

# తమిళనాడులో రాహుల్ గాంధీ భారీ సభ.. హామీల వెల్లువ

- పాండియనల్లూరులో కాంగ్రెస్ ప్రజాసభకు విశేష స్పందన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరు
- సంక్షేమ హామీలతో ప్రజలకు ఆకర్షణ



**తమిళనాడు, ఏప్రిల్ 18 పల్లె వెలుగు**

తమిళనాడులోని పాండియనల్లూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భారీ ప్రజాసభలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సభకు భారీగా ప్రజలు తరలివచ్చి కాంగ్రెస్ హామీలకు స్పందన తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా హాజరై పార్టీ కార్యక్రమాలకు మద్దతు తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అజెండాను ప్రజలకు చేరవేయడంలో ఈ సభ కీలకంగా మారింది.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ప్రజలకు ఆరు ప్రధాన హామీలను ప్రకటించింది. మహిళలకు నెలకు రూ.2,000, వృద్ధులు మరియు దివ్యాంగులకు రూ.2,000 ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపింది. విద్యార్థులకు నెలకు రూ.2,000 స్కాలర్‌షిప్, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కోసం రూ.2,500 అందిస్తామని ప్రకటించింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను 300 రోజుల్లో భర్తీ చేస్తామని, మహిళలకు ఆస్తి రిజిస్ట్రేషన్ ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీలు సామాజిక న్యాయం, సమానత్వాన్ని లక్ష్యంగా పెట్టుకుని రూపొందించబడినవని నాయకులు పేర్కొన్నారు. సభలో మాట్లాడిన రాహుల్ గాంధీ ప్రజలకు గౌరవం, అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కలిసిన విధానాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరయ్యారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఈ హామీలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**ఢిల్లీ, ఏప్రిల్ 18 పల్లె వెలుగు**

మహిళా రిజర్వేషన్ బిల్లుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృత వ్యాఖ్యలు చేశారు. 2023 నాటి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితే దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలోపు మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తే తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవడాన్ని దేశ ప్రయోజనాల దృష్ట్యా ఒక ముఖ్య పరిణామంగా అభివర్ణించారు. ఇది కేవలం రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాలకు ఎదురుదెబ్బ అని పేర్కొన్నారు. దేశ సమగ్రతను కాపాడటంలో ఈ పరిణామం కీలకమైందని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలు చేసి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. ఈ కుట్రను అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర కీలకమైందని తెలిపారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తరాది, దక్షిణాది మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నించడం ప్రమాదకరమని హెచ్చరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడంలో ఎలాంటి అడ్డంకులు లేవని, చిన్న సవరణలతో వెంటనే అమలు చేయవచ్చని ఆయన సూచించారు. ముఖ్యంగా ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కూడా సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా రిజర్వేషన్లు ఉండాలని డిమాండ్ చేశారు. ఇది సమగ్ర సామాజిక న్యాయానికి అవసరమని పేర్కొన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. లోక్‌సభ సీట్లను 850కి పెంచి శాశ్వత అధికారాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. ఈ విధానం ప్రజాస్వామ్యానికి ముప్పు అని వ్యాఖ్యానించారు. సోమవారం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే ఇండియా కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇస్తుందని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం రాజకీయ విభేదాలను పక్కనబెట్టి కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా సాధికారత కాంగ్రెస్ సిద్ధాంతాల్లో ప్రధాన భాగమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ వంటి నాయకత్వం దేశానికి మార్గదర్శకమైందని గుర్తుచేశారు. బీజేపీ నుంచి ఇప్పటివరకు మహిళా అధ్యక్షురాలు లేకపోవడం వారి మహిళా దృక్పథాన్ని చూపిస్తుందని విమర్శించారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, చట్టసభల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం సమాజ పురోగతికి అవసరమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు దేశ రాజకీయాల్లో ఒక చారిత్రక అడుగు అవుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుతూ, సమాన అవకాశాలు కల్పించే విధంగా కేంద్రం ముందుకు రావాలని ఆయన కోరారు. దేశ సమగ్రత, సమాన అభివృద్ధి లక్ష్యంగా అన్ని నిర్ణయాలు ఉండాలని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# చట్టం ఎవరికీ చుట్టం కాకూడదు

**ఢిల్లీ, ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు ):**

ఇలాంటి కేసుల్లో బాధితుల కుటుంబాలు, సాక్షులూ ఎన్నో కష్టనష్టాలను, ప్రలోభాలను అధిగమించి, పూర్తి సహకారాన్ని ఇచ్చారంటే వారిని అభినందించక తప్పదు! రెండో అంశం జ్యుడీషియరీ మరణశిక్షను మరిచిపోరాని తీర్పుగా నిందితులకు ఇవ్వటం వల్ల, పోలీసుస్టేషన్లలో 'లాకప్ డెత్'లు కనుమరుగయ్యే అవకాశం ఉంది. చట్టాలను తాము చేతుల్లోకి తీసుకుంటే విపరీత పరిణామాలు ఎదుర్కోక తప్పదు అన్న గుణపాఠాన్ని పోలీసులు నేర్చుకున్నవారవుతారు! ఎంతమంచి పేరు సంపాదించుకున్నా, స్టేషన్‌లో జరిగే మరణాల వల్ల ఆ పేరు మటుమాయమై, చెడ్డ పేరు మోయాల్సి వస్తుంది! దర్యాప్తు అధికారులు శ్రమించి, సాక్ష్యాల సేకరణ, వాటిని కాపాడుకోవటంలో శ్రద్ధ వహించటం వల్ల, ప్రాసిక్యూషన్ వారు సాక్ష్యాలను కోర్టులలో డిఫెన్స్ వారు తిప్పికొట్టలేని రీతిలో ప్రవేశపెట్టటంతో ఈ అరుదైన శిక్ష సాధ్యమయింది! అమాయకుడైన వ్యాపారస్థుడు జయరాజ్‌ను, అతని కొడుకు బెనిక్స్‌ను సాత్తాన్‌కుళం పోలీసు స్టేషన్‌లో (తూత్తుకూడి, తమిళనాడు) ఆరేళ్ల క్రితం చిత్రహింసలు పెట్టారు. ఆ హింసకు వారిద్దరూ బలయ్యారు. జయరాజ్‌ను కోవిడ్ సమయంలో లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించారని పోలీసులు కస్టడీలో పెట్టి కొడుతున్నప్పుడు, కొడుకు బెనిక్స్ తన తండ్రిని నిష్కారణంగా ఎందుకు కొట్టారని పోలీసులను ప్రశ్నించాడు. దాంతో ఇద్దరి దుస్తులు ఊడతీసి, దారుణంగా రాత్రివేళ కొట్టారు! పైగా వారి శరీరాల నుంచి వచ్చిన రక్తాన్ని వారి చేతే కడిగించారు, వారి దుస్తులతోనే శుభ్రం చేయించారు! ఆ తర్వాత ఒక ఎఫ్ఐఆర్‌ను తప్పుల తడకగా నమోదుచేసి, లేనిపోని సెక్షన్లు పెట్టి, గవర్నమెంట్ డాక్టర్ దగ్గర ప్రవేశపెట్టి, 'ఫిట్ ఫర్ రిమాండ్' అని ఆయనతో తప్పుడు రిపోర్టు సంపాదించి, మేజిస్ట్రేట్ ముందు ఉంచారు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కూడా మెకానికల్‌గా జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు! చివరకు వారు చనిపోవటంతో, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మదురై పోలీసుస్టేషన్‌ను పరిశీలించి పరిస్థితుల అవకతవకలను గుర్తించారు. జస్టిస్ సి.యన్. ప్రకాశ్, జస్టిస్ పుహలేంది (మదురై హైకోర్టు) కేసును సుమోటోగా గుర్తించి పోలీసుస్టేషన్‌ను, సాక్ష్యాధారాలను జాగ్రత్తపర్చటానికి తమ ఆధీనంలోకి తీసుకొమ్మని రెవెన్యూ అధికారులకు ఒక అసాధారణ ఆర్డర్ ఇచ్చారు! రేవతి అనే హెడ్ కానిస్టేబుల్ తన సహచర పోలీసులకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పటంతో కేసు పెద్ద మలుపు తిరిగింది! సీబీఐ కేసు దర్యాప్తులో సేకరించిన రక్తపు శాంపిల్స్, బాధితుల డీఎన్ఏ మ్యాచ్ అయ్యాయి! నేర సమయంలో ఇద్దరు బాధితులు, నిందితులు ఒకేచోట ఉన్నారని కాల్ డేటా రికార్డులు ధ్రువపర్చటంతో కేసులో బలం చేకూరింది! రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే చరిత్ర క్షమించదు ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచింది. ఏడో గ్యారెంటీగా భావప్రకటనా స్వేచ్ఛను కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రజల ఆస్తులు కూలుస్తామని ఎనిమిదో గ్యారెంటీని చెప్పకుండా దాచుకున్నది. ఇప్పుడు తమ రహస్య ఎజెండాను అమలు చేస్తున్నదనే అనుమానం ప్రజల్లో కలిగేలా వ్యవహరిస్తున్నది. రాష్ట్రంలో మన భారత రాజ్యాంగ పీఠిక అభాసు పాలవుతున్నది. పౌరుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వేదన కలిగిస్తున్నది. బాధ్యతాయుత ప్రభుత్వం చేయాల్సిన పని ఇలా కానే కాదు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలన కాళరాత్రులను ప్రజల జీవితాల్లోకి ప్రవహింప చేస్తున్నది. చట్టం ముందు అందర్నీ సమానంగా చూస్తామని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ప్రమాణం చేసిన నాయకులు వాటిని గాలికొదిలేస్తున్నరు. ఎవ్వరూ చెప్పినా.. ఎంత చెప్పినా.. ప్రజల గగ్గోలు పెడుతున్నాడ గోడు గోడమని గోస పడుతున్నా కనీసం కనికరించడం లేదు. ఎప్పుడు ఎవరి ఇండ్లు కూల్చేస్తారో తెలియదు. ఎప్పుడు ఎక్కడ హైడ్రాపేరుతో బుల్డోజర్లు వస్తాయో తెలియని భయానక వాతావరణం నేడు రాష్ట్రంలో కన్పిస్తూ ఉన్నది. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచింది. ఏడో గ్యారెంటీగా భావప్రకటనా స్వేచ్ఛను కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రజల ఆస్తులు కూలుస్తామని ఎనిమిదో గ్యారెంటీని చెప్పకుండా దాచుకున్నది. ఇప్పుడు తమ రహస్య ఎజెండాను అమలు చేస్తున్నదనే అనుమానం ప్రజల్లో కలిగేలా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ వ్యవహార శైలి గురించి మరింత నిర్దుష్టంగా చెప్పాలంటే భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హామీ అయిన ఆర్టికల్ 19, 21తో పాటు చట్టబద్ధమైన ఆస్తి హక్కును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది. తమ జీవన భద్రతకు



ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాల్సి ఉంటుంది. 1973లో సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. అదే కేశవానంద భారతీ కేసుగా చరిత్రకెక్కింది. పౌరుల హక్కుల కంటే పార్లమెంట్, అసెంబ్లీ చేసిన చట్టాలు మహోన్నతమైనవి ఏమీ కాదని చెప్పింది. హైడ్రాపై అసెంబ్లీ ఆమోదముద్ర వేయించుకున్నంత మాత్రాన ప్రజల ఆస్తులను, వారి గౌరవ ప్రదమైన జీవితాలను ధ్వంసం చేసేహక్కు చట్టసభలకు ఉంటుందా? ప్రజల జీవితాలకు రక్షణ లేకుండా చేయాలని చట్టాలు చెప్తున్నాయా.? ప్రభుత్వం వహరిస్తున్న తీరు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధం కాదా? 1960-80 మధ్య కాలంలో భారత రాజ్యాంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సందర్భం. ఎస్ఆర్ బొమ్మై కేసు, కేశవానంద భారతి కేసుతోపాటు చాలా కేసుల్లో న్యాయస్థానాలు చొరవ తీసుకోవడం వల్ల భారత ప్రజాస్వామ్య సజీవతకు బీజం పడింది. అంతేకాదు పౌరులు గౌరవప్రదంగా, నిర్భయంగా జీవించే ధైర్యాన్ని కూడా న్యాయస్థానాలు కల్పించాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కోర్టులు మొట్టికాయలు వేసినా తన తీరు మార్చుకోవడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీ రాగానే కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇది ఇటీవల పరాకాష్టకు చేరింది. ఖమ్మం జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న వెలుగుమట్లలో పేదలకు చెందిన వందలాది నివాసాలను ధ్వంసం చేసింది. ప్రజల పట్ల ప్రేమ లేకపోవడమే ఇందుకు కారణమా? లేకపోతే చట్టాల పట్ల గౌరవం లేకపోడమే కారణమా? తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అనుకుంటున్నారా కాంగ్రెస్ పార్టీ తమది ప్రజాస్వామ్యయుత నేపథ్యం అని చెప్పకుంటుంది. కానీ చర్యలు మాత్రం దానికి భిన్నంగా ఉంటాయి. భవిష్యత్తు అభివృద్ధి కోసమని గడిచిన ఏడు దశాబ్దాలుగా ఇక్కడి పేదలకు జీవనాధారమైన భూములు కోల్పోయారు. ఎక్కడెక్కడి వారో ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారు. స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడి వారు మాత్రం మౌలిక సదుపాయాల కోసమని, నైట్‌మార్కెట్ కోసమని నివాసాలను, భూములను కోల్పోతున్నారు. మన రాజ్యాంగం ఇచ్చిన హామీ ప్రకారం ఎవరైనా ఎక్కడైనా జీవించొచ్చు, వ్యా పారాలు చేసుకోవచ్చు. నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఇతరుల కోసం తరాలకు తరాలు ఆస్తులు కోల్పోవడాన్ని రాజ్యాంగం సమర్థిస్తుందా? ఇక్కడి పేదలను నిలువునా ముంచుతామని అంటే నిర్దేశిత చట్ట నియామాలు మౌనంగా ఉంటాయా? ఎలాంటి అభివృద్ధి అయినా సరే విధ్వంసం, విస్తాపనకు ప్రత్యామ్నాయాలు లేనే లేవా? ఈ తీరులో పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు. మూసీ సుందీకరణ కోసం సుమారు యాభై కిలోమీటర్ల మేర లక్షలాది నివాసాలను ధ్వంసం చేస్తామని అంటే ఎట్లా ఊరుకోవాలి? చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు?స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడి వారు మాత్రం మౌలిక సదుపాయాల కోసమని, నైట్‌మార్కెట్ కోసమని నివాసాలను, భూములను కోల్పోతున్నారు. మన రాజ్యాంగం ఇచ్చిన హామీ ప్రకారం ఎవరైనా ఎక్కడైనా జీవించొచ్చు, వ్యా పారాలు చేసుకోవచ్చు. నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఇతరుల కోసం తరాలకు తరాలు ఆస్తులు కోల్పోవడాన్ని రాజ్యాంగం సమర్థిస్తుందా? ఇక్కడి పేదలను నిలువునా ముంచుతామని అంటే నిర్దేశిత చట్ట నియామాలు మౌనంగా ఉంటాయా? ఎలాంటి అభివృద్ధి అయినా సరే విధ్వంసం, విస్తాపనకు ప్రత్యామ్నాయాలు లేనే లేవా? ఈ తీరులో పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు. మూసీ సుందీకరణ కోసం సుమారు యాభై కిలోమీటర్ల మేర లక్షలాది నివాసాలను ధ్వంసం చేస్తామని అంటే ఎట్లా ఊరుకోవాలి? చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు? లేకపోతే అధికారానికి కండ్లు ఉండవు, సంపదకు ఆత్మ ఉండదనే నానుడిని నిజం చేస్తున్నారా? ఎవరెట్లా అనుకున్నా తాము అనుకున్న విధంగా ముందుకెళ్తామనే ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారా? కాంగ్రెస్ పాలనలో కూల్చడం తప్పా నిర్మించడం ఎక్కడైనా ఉన్నదా? కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమున్నదని భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. అంతా తమ ఇష్టం అనే భావనతో పాలకులు ఉంటే గనుక ముమ్మాటికీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నట్టే, పౌరుల జీవన భద్రతను గాలికి వదిలేసినట్టే.. భారత రాజ్యాంగ పీఠికకు తూట్లు పొడుస్తున్నట్టే. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలక పెద్దలు తప్పును సరిచేసుకోకుంటే చరిత్ర అస్సలు క్షమించదు.చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు? లేకపోతే అధికారానికి కండ్లు ఉండవు, సంపదకు ఆత్మ ఉండదనే నానుడిని నిజం చేస్తున్నారా? ఎవరెట్లా అనుకున్నా తాము అనుకున్న విధంగా ముందుకెళ్తామనే ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారా? కాంగ్రెస్ పాలనలో కూల్చడం తప్పా నిర్మించడం ఎక్కడైనా ఉన్నదా? కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమున్నదని భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. అంతా తమ ఇష్టం అనే భావనతో పాలకులు ఉంటే గనుక ముమ్మాటికీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నట్టే, పౌరుల జీవన భద్రతను గాలికి వదిలేసినట్టే.. భారత రాజ్యాంగ పీఠికకు తూట్లు పొడుస్తున్నట్టే. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలక పెద్దలు తప్పును సరిచేసుకోకుంటే చరిత్ర అస్సలు క్షమించదు. చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలు చూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రానికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు? లేకపోతే అధికారానికి కండ్లు ఉండవు, సంపదకు ఆత్మ ఉండదనే నానుడిని నిజం చేస్తున్నారా? ఎవరెట్లా అనుకున్నా తాము అనుకున్న విధంగా ముందుకెళ్తామనే ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారా? కాంగ్రెస్ పాలనలో కూల్చడం తప్పా నిర్మించడం ఎక్కడైనా ఉన్నదా?

## 'కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యం వారంలోగా స్పష్టత ఇవ్వాలి'




**బూర్గంపహాడ్, ఏప్రిల్ 18 : ( పల్లె వెలుగు ):**

కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మండుటెండను సైతం లెక్కచేయకుండా 23 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వరంగల్ లేబర్ జాయింట్ కమిషనర్ స్పందించినట్లు జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ.యాకూబ్‌పాషా.. కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ దీక్షలకు స్పందించిన లేబర్ కమిషన్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మండుటెండను సైతం లెక్కచేయకుండా 23 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు వరంగల్ లేబర్ జాయింట్ కమిషనర్ స్పందించినట్లు జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ.యాకూబ్‌పాషా, బల్లెం నాగయ్య అన్నారు. శుక్రవారం రిలే దీక్షలకు సంబంధించి కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యం వారంలోగా స్పష్టత ఇవ్వాలని యాజమాన్యాన్ని లేబర్ కమిషన్ ఆదేశించినట్లు తెలిపారు. 23వ దీక్షలో మర్రి వెంకటరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, మేకల సందీప్, జంగిలి శ్రీను పాల్గొనగా వారికి ఐటీసీ ఐఎన్టీయూసీ నాయకులు రెబ్బులపల్లి హరికృష్ణ, జేఏసీ కో కన్వీనర్ ఆకిని సర్వేశ్వరరావు, ఆకిని చంద్రరావు, సూరిశెట్టి జగదీష్, బాదం సంతోశ్‌రెడ్డి పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఐటీసీ యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని పలుమార్లు లేబర్ జాయింట్ కమిషనర్‌కు జేఏసీ బాధ్యులం వినతిపత్రాలు ఇవ్వగా ఎట్టకేలకు స్పందించి వారం రోజుల్లో యాజమాన్యం కార్మిక సమస్యలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించారన్నారు. కార్మిక సమస్యలను ఇప్పటికైనా యాజమాన్యం పరిష్కరించకపోతే సమ్మెకు వెళతామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ దీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ లక్ష్య సాధనలో పెద్దపల్లి ముందంజలో ఉండాలి

- పఠన, రచన, గణిత నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి
- ఉపాధ్యాయుల వినూత్న బోధన పద్ధతులతో మెరుగైన ఫలితాలు
- ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ పాఠశాలలకు ప్రశంసలు



**పెద్దపల్లి, ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు ) :**

ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల భాషా, గణిత నైపుణ్యాల అభివృద్ధి కోసం ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసి పెద్దపల్లి జిల్లా ముందంజలో నిలవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం ఎంబీ గార్డెన్‌లో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ జిల్లా కాన్క్లేవ్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ప్రొజెక్టర్ ద్వారా జిల్లా స్థాయి పురోగతిని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలను ఎఫ్ఎల్ఎన్ ఛాంపియన్ పాఠశాలలుగా ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు అనుసరిస్తున్న వినూత్న బోధన పద్ధతులను అభినందించారు. పఠన అవగాహన, రచనా నైపుణ్యం, గణితంలో గుణకం, భాగహారం వంటి అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బేస్‌లైన్, మిడ్‌లైన్, ఎండ్‌లైన్ పరీక్షల ఆధారంగా అభ్యాస స్థాయిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలాల వారీగా ఫలితాలను సమీక్షించి లోపాలు ఉన్న చోట ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించి ప్రతి విద్యార్థి ప్రాథమిక నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి. శారద, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు.

# అమరావతి పట్ల వక్రబుద్ధి ఎందుకో

**ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు ):**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5 ప్రకారం "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండుట: (1) నిర్ణీత దినము నుంచి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని... ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5 ప్రకారం "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండుట: (1) నిర్ణీత దినము నుంచి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని హైదరాబాద్, పది సంవత్సరాలకు మించని కాలం పాటు, తెలంగాణ రాష్ట్రానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉమ్మడి రాజధానిగా ఉండును. (2) ఉపవిభాగం (1)లో పేర్కొన్న కాలపరిమితి ముగిసిన పిమ్మట, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా ఉండును, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక నూతన రాజధాని ఉండును."ఇందులోని సారాంశాన్ని అర్థం చేసుకోవడానికి న్యాయశాస్త్రంలో పట్టభద్రుడై ఉండాల్సిన అవసరం లేదు. ఇది పార్లమెంటు చేసిన చట్టం. ఆ చట్టంలో నిర్దిష్టంగా పేర్కొన్న పది సంవత్సరాల కాలపరిమితి 2024 జూన్ 2 నాటికి ముగిసింది. చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్ర రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతున్నది. చట్టానికి సవరణ చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని పేరు ప్రస్తావించడం ద్వారా చట్టంలోని అస్పష్టతను తొలగించాల్సిన అనివార్య పరిస్థితిని చట్టాన్ని ఆమోదించిన పార్లమెంటు కల్పించింది. ఈ బాధ్యతను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 6 ప్రకారం "ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటుకై నిపుణుల కమిటీ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 అమలులోకి వచ్చిన తేదీ నుంచి ఆరు నెలలకు మించని కాలపరిమితిలో, ఆంధ్రప్రదేశ్ వారసత్వ రాష్ట్రానికి సంబంధించిన నూతన రాజధాని విషయంలో గల వివిధ ప్రత్యామ్నాయాలను అధ్యయనం చేసి, తగిన సిఫార్సులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయును." ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014 భాగం, సెక్షన్ 6 ప్రకారం 'రాజధాని అంశం'పై కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఆ కమిటీ రాజధానిని ఎక్కడ నెలకొల్పాలన్న దానిపై విస్పష్టమైన సిఫార్సు చేయకుండానే నివేదిక సమర్పించింది. 'అమరావతి'ని రాజధానిగా శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. భూ సేకరణ చట్టం2013 ప్రకారం కాకుండా రైతులను రాజధాని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చట్టాన్ని ప్రత్యేకంగా రూపొందించి, దాదాపు 34,000 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుంచి అమరావతికి తరలివచ్చింది. పాలన సాగుతున్నది. శాసనమండలి, శాసనసభల సమావేశాలు జరుగుతున్నాయి. హైకోర్టు, గవర్నర్ కార్యాలయం అమరావతిలోనే ఉన్నాయి. 2019 నాటికి ముందే, అంటే గడువు ముగియడానికి ఐదేళ్ల ముందే రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ అమరావతి కేంద్రంగానే పనిచేస్తున్నాయి. అయినా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5(2)కు సవరణ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని ప్రస్తావించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేసింది. పర్యవసానంగా భారీ నష్టం జరిగింది. వ్యవస్థలపై విశ్వసనీయత గొడ్డలిపెట్టుకు గురయ్యింది. ప్రజా ఉద్యమం అమరావతి రాజధానిని పరిరక్షించుకున్నది. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నేడు నెరవేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014లో పేర్కొన్న మేరకు అమరావతిని ఆధునిక ప్రజా రాజధానిగా యుద్ధప్రాతిపదికన నిర్మించడానికి అవసరమైన నిధులను సమకూర్చి, అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాల్సిన, సంపూర్ణ సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. రాజధాని అమరావతి పరిధిలోను, రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చట్టంలో పొందుపరచిన సంస్థలు, కడప ఉక్కు కర్మాగారం, ఓడరేవు నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, ప్రత్యేక తరగతి హోదా, తదితర చట్టబద్ధమైన హామీల అమలు పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి. వాటిని సాధించుకోవడానికి రాజకీయ అనుబంధాలకు అతీతంగా ప్రజలు గళమెత్తాలి.'రాజధాని అంశం'పై కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఆ కమిటీ రాజధానిని ఎక్కడ



నెలకొల్పాలన్న దానిపై విస్పష్టమైన సిఫార్సు చేయకుండానే నివేదిక సమర్పించింది. 'అమరావతి'ని రాజధానిగా శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. భూ సేకరణ చట్టం2013 ప్రకారం కాకుండా రైతులను రాజధాని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చట్టాన్ని ప్రత్యేకంగా రూపొందించి, దాదాపు 34,000 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుంచి అమరావతికి తరలివచ్చింది. పాలన సాగుతున్నది. శాసనమండలి, శాసనసభల సమావేశాలు జరుగుతున్నాయి. హైకోర్టు, గవర్నర్ కార్యాలయం అమరావతిలోనే ఉన్నాయి. 2019 నాటికి ముందే, అంటే గడువు ముగియడానికి ఐదేళ్ల ముందే రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ అమరావతి కేంద్రంగానే పనిచేస్తున్నాయి. అయినా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5(2)కు సవరణ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని ప్రస్తావించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేసింది. పర్యవసానంగా భారీ నష్టం జరిగింది. వ్యవస్థలపై విశ్వసనీయత గొడ్డలిపెట్టుకు గురయ్యింది. ప్రజా ఉద్యమం అమరావతి రాజధానిని పరిరక్షించుకున్నది. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నేడు నెరవేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014లో పేర్కొన్న మేరకు అమరావతిని ఆధునిక ప్రజా రాజధానిగా యుద్ధప్రాతిపదికన నిర్మించడానికి అవసరమైన నిధులను సమకూర్చి, అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాల్సిన, సంపూర్ణ సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. రాజధాని అమరావతి పరిధిలోను, రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చట్టంలో పొందుపరచిన సంస్థలు, కడప ఉక్కు కర్మాగారం, ఓడరేవు నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, ప్రత్యేక తరగతి హోదా, తదితర చట్టబద్ధమైన హామీల అమలు పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి. వాటిని సాధించుకోవడానికి రాజకీయ అనుబంధాలకు అతీతంగా ప్రజలు గళమెత్తాలి. 'రాజధాని అంశం'పై కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఆ కమిటీ రాజధానిని ఎక్కడ నెలకొల్పాలన్న దానిపై విస్పష్టమైన సిఫార్సు చేయకుండానే నివేదిక సమర్పించింది. 'అమరావతి'ని రాజధానిగా శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. భూ సేకరణ చట్టం2013 ప్రకారం కాకుండా రైతులను రాజధాని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చట్టాన్ని ప్రత్యేకంగా రూపొందించి, దాదాపు 34,000 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుంచి అమరావతికి తరలివచ్చింది. పాలన సాగుతున్నది. శాసనమండలి, శాసనసభల సమావేశాలు జరుగుతున్నాయి. హైకోర్టు, గవర్నర్ కార్యాలయం అమరావతిలోనే ఉన్నాయి. 2019 నాటికి ముందే, అంటే గడువు ముగియడానికి ఐదేళ్ల ముందే రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ అమరావతి కేంద్రంగానే పనిచేస్తున్నాయి. అయినా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5(2)కు సవరణ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని ప్రస్తావించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేసింది. పర్యవసానంగా భారీ నష్టం జరిగింది. వ్యవస్థలపై విశ్వసనీయత గొడ్డలిపెట్టుకు గురయ్యింది. ప్రజా ఉద్యమం అమరావతి రాజధానిని పరిరక్షించుకున్నది. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నేడు నెరవేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014లో పేర్కొన్న మేరకు అమరావతిని ఆధునిక ప్రజా రాజధానిగా యుద్ధప్రాతిపదికన నిర్మించడానికి అవసరమైన నిధులను సమకూర్చి, అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాల్సిన, సంపూర్ణ సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. రాజధాని అమరావతి పరిధిలోను, రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చట్టంలో పొందుపరచిన సంస్థలు, కడప ఉక్కు కర్మాగారం, ఓడరేవు నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, ప్రత్యేక తరగతి హోదా, తదితర చట్టబద్ధమైన హామీల అమలు పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి. వాటిని సాధించుకోవడానికి రాజకీయ అనుబంధాలకు అతీతంగా ప్రజలు గళమెత్తాలి. 'రాజధాని అంశం'పై కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఆ కమిటీ రాజధానిని ఎక్కడ నెలకొల్పాలన్న దానిపై విస్పష్టమైన సిఫార్సు చేయకుండానే నివేదిక సమర్పించింది. 'అమరావతి'ని రాజధానిగా శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. భూ సేకరణ చట్టం2013 ప్రకారం కాకుండా రైతులను రాజధాని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చట్టాన్ని ప్రత్యేకంగా రూపొందించి, దాదాపు 34,000 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుంచి అమరావతికి తరలివచ్చింది. పాలన సాగుతున్నది. శాసనమండలి, శాసనసభల సమావేశాలు జరుగుతున్నాయి. హైకోర్టు, గవర్నర్ కార్యాలయం అమరావతిలోనే ఉన్నాయి. 2019 నాటికి ముందే, అంటే గడువు ముగియడానికి ఐదేళ్ల ముందే రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ అమరావతి కేంద్రంగానే పనిచేస్తున్నాయి. అయినా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5(2)కు సవరణ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని ప్రస్తావించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేసింది. పర్యవసానంగా భారీ నష్టం జరిగింది. వ్యవస్థలపై విశ్వసనీయత గొడ్డలిపెట్టుకు గురయ్యింది. ప్రజా ఉద్యమం అమరావతి రాజధానిని పరిరక్షించుకున్నది. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నేడు నెరవేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014లో పేర్కొన్న మేరకు అమరావతిని ఆధునిక ప్రజా రాజధానిగా యుద్ధప్రాతిపదికన నిర్మించడానికి అవసరమైన నిధులను సమకూర్చి, అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాల్సిన, సంపూర్ణ సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది. రాజధాని అమరావతి పరిధిలోను, రాష్ట్ర అభివృద్ధికి, ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చట్టంలో పొందుపరచిన సంస్థలు, కడప ఉక్కు కర్మాగారం, ఓడరేవు నిర్మాణం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, ప్రత్యేక తరగతి హోదా, తదితర చట్టబద్ధమైన హామీల అమలు పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ప్రదర్శించాలి. వాటిని సాధించుకోవడానికి రాజకీయ అనుబంధాలకు అతీతంగా ప్రజలు గళమెత్తాలి. 'రాజధాని అంశం'పై కేంద్ర ప్రభుత్వం శివరామకృష్ణన్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఆ కమిటీ రాజధానిని ఎక్కడ నెలకొల్పాలన్న దానిపై విస్పష్టమైన సిఫార్సు చేయకుండానే నివేదిక సమర్పించింది. 'అమరావతి'ని రాజధానిగా శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసింది. భూ సేకరణ చట్టం2013 ప్రకారం కాకుండా రైతులను రాజధాని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమీకరణ చట్టాన్ని ప్రత్యేకంగా రూపొందించి, దాదాపు 34,000 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుంచి అమరావతికి తరలివచ్చింది. పాలన సాగుతున్నది. శాసనమండలి, శాసనసభల సమావేశాలు జరుగుతున్నాయి. హైకోర్టు, గవర్నర్ కార్యాలయం అమరావతిలోనే ఉన్నాయి. 2019 నాటికి ముందే, అంటే గడువు ముగియడానికి ఐదేళ్ల ముందే రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలన్నీ అమరావతి కేంద్రంగానే పనిచేస్తున్నాయి. అయినా, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014, భాగం, సెక్షన్ 5(2)కు సవరణ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అని ప్రస్తావించాల్సిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేసింది. పర్యవసానంగా భారీ నష్టం జరిగింది. వ్యవస్థలపై విశ్వసనీయత గొడ్డలిపెట్టుకు గురయ్యింది. ప్రజా ఉద్యమం అమరావతి రాజధానిని పరిరక్షించుకున్నది. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతను నేడు నెరవేర్చింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం2014లో పేర్కొన్న మేరకు అమరావతిని ఆధునిక ప్రజా రాజధానిగా యుద్ధప్రాతిపదికన నిర్మించడానికి అవసరమైన నిధులను సమకూర్చి, అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాల్సిన, సంపూర్ణ సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నది.

# ఇంధన భద్రత భవిష్యత్తు ఏమిటి

**ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు ):**




ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. పేద దేశాల ప్రభుత్వాలే కాకుండా సంపన్న దేశాల పాలకులు సైతం ఇంధన అభద్రత గురించి....

ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. పేద దేశాల ప్రభుత్వాలే కాకుండా సంపన్న దేశాల పాలకులు సైతం ఇంధన అభద్రత గురించి తమ ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఇంధన వనరుల లభ్యత విషయంలో చాలా విపత్కర పరిస్థితులు దాపురించనున్నాయని ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్నాయి. మరి సమీప భవిష్యత్తులో ప్రపంచ ఇంధన భద్రత స్థితిగతులు ఎలా ఉండనున్నాయి? ఇదొక ఆవశ్యక ప్రశ్న.పశ్చిమాసియాలో అర్థరహిత యుద్ధం వల్ల సంభవించిన భారీ ప్రాణ నష్టం, ఆస్తినష్టాన్ని విస్మరించవద్దని కోరుతున్నాను. చమురు సరఫరాలలో అంతరాయం వల్ల యుద్ధ భూమికి సుదూర ప్రాంతాలలోని ప్రజలకు ఎదురవుతున్న కష్ట నష్టాలు అన్నీ ఇన్నీ కావు కదా. వంటగ్యాస్ కొరతతో లక్షలాది కుటుంబాలు ఎదుర్కొంటున్న వెతలు వర్ణనాతీతమైనవి. చాలా కుటుంబాలు తమ ఆదాయంలో అధిక భాగాన్ని ఎల్పీజీ సిలిండర్లను సమకూర్చుకునేందుకే వెచ్చిస్తున్నాయి. మన దేశంతో సహా అభివృద్ధి చెందుతున్న దేశాలు చమురు దిగుమతులకు భారీ వ్యయం చేస్తున్నాయి. పెరిగిన చమురు ధరలు ఆర్థిక వ్యవస్థలను కుదేలుపరుస్తున్నాయి. ఇప్పటికే వాతావరణ మార్పు పర్యవసానాలతో సతమతమవుతున్న రైతులు ఎరువుల కొరతతో మరిన్ని కష్టాల బారిన పడ్డారు. ప్రపంచ ఆహార సరఫరాకు ముప్పు వాటిల్లనున్నదని మరి చెప్పాలా? ఇరాన్‌పై అగ్రరాజ్య యుద్ధంతో నియమాల ఆధారిత ప్రపంచ వ్యవస్థ కూలిపోయింది. ఆ అహేతుక యుద్ధం పట్ల పలు దేశాల నాయకుల ప్రతిస్పందన చాలా పిరికితనంతో కూడుకుని ఉన్నది. ఈ యుద్ధ పర్యవసానాలు ప్రపంచ ఇంధన భద్రతపై ఎటువంటి ప్రభావాన్ని చూపనున్నాయి? ఈ అనుచిత యుద్ధం ప్రజ్వరిల్లక ముందే ప్రపంచ దేశాలు ఇంధన పరివర్తన కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నాయి. విద్యుదుత్పత్తికి బొగ్గు స్థానంలో పునరుత్పాదక ఇంధన వనరులను అధికంగా వినియోగిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్‌తో నడిచే వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాల వాడకం పెరిగిపోతోంది. 2025లో ప్రపంచ విద్యుదుత్పత్తిలో పునరుత్పాదక ఇంధనవనరుల వాటా ఇంచుమించు 50 శాతంగా ఉన్నదని అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన వనరుల సంస్థ నివేదిక ఒకటి వెల్లడించింది. ఆ ఏడాది అదనపు విద్యుదుత్పత్తిలో 85శాతం పునరుత్పాదక విద్యుత్ వనరుల మూలంగానే సమకూరిందని కూడా ఆ నివేదిక పేర్కొంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఈ ఇంధన పరివర్తన అందరూ భావిస్తున్నట్టుగా చైనాలో గానీ, యూరోపియన్ దేశాలలోగానీ సంభవించడం లేదు. మార్పుకు తీవ్రంగా లోనవుతున్న 74 దేశాల సంయుక్త సంస్థ భాగస్వామ్యంతో 'ఎంబెర్' అన్న థింక్ ట్యాంక్ వెలువరించిన ఒక నివేదిక ప్రకారం ఆ దేశాలు ఎలెక్ట్రోటెక్‌ను వేగవంతంగా అమలు చేస్తున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే సౌర, పవన తదితర అధునాతన విద్యుత్ సాంకేతికతలను ఉపయోగించుకోవడం ద్వారా ఇంధన పరివర్తనను వేగవంతం చేస్తున్నాయి. చాలా వరకు అల్పాదాయ ఆర్థిక వ్యవస్థలు అయిన ఈ దేశాలన్నీ ఇంధన దిగుమతిదారులే. కోట్లాది ప్రజల మౌలిక అవసరాలను తీర్చగల ఇంధన సమృద్ధి ఈ దేశాలకు లేదు. అయితే సౌర ఫలకాలు, బ్యాటరీలు, విద్యుత్ వాహనాల ధరలు భరించదగినవిగా ఉన్నందున వాటిని చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. సౌర విద్యుదుత్పత్తిలో నాంబియా, టోగో, బ్యాటరీల విక్రయాలలో జోర్డాన్, కిర్గిస్థాన్, విద్యుత్ వాహనాల వినియోగంలో నేపాల్, శ్రీలంక ముందంజలో ఉన్నాయని 'ఎంబెర్' నివేదిక పేర్కొంది. నేపాల్, శ్రీలంకలో రోడ్లపైకి కొత్తగా వస్తున్న వాహనాలో 70శాతం విద్యుత్ వాహనాలేకావడం గమనార్హం. ప్రస్తుత అంతరాయం ఇంధన దిగుమతుల వ్యయాన్ని విపరీతంగా పెంచివేసింది. ఫలితంగా ఇంధన భద్రతను సమకూర్చుకోవాల్సిన ఆవశ్యకతపై అన్ని దేశాలు జాగృతమయ్యాయి. చాలా దేశాలు బొగ్గు, కర్ర బొగ్గు మొదలైన సొంత వనరులను మరింత ఎక్కువగా వినియోగించుకుంటున్నాయి. ఇదే సమయంలో శిలాజ ఇంధనాలను కాకుండా పునరుత్పాదక ఇంధనాలను ఉపయోగించుకునేందుకు అనేక దేశాలు ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ పరిణామాలు ఇంధన భవిష్యత్తుకు కొత్త రూపునివ్వనున్నాయి. ప్రస్తుత చమురు, గ్యాస్ సంక్షోభం స్వల్పకాలికమైనది కాదు. హోర్ముజ్ మూసివేత వల్ల ప్రపంచ చమురు సరఫరాలో 20శాతానికి అంతరాయమేర్పడింది. ఆ జలసంధిని తెరిచినప్పటికీ ఇటీవలి యుద్ధంలో పశ్చిమాసియాలో దెబ్బతిన్న చమురు ఉత్పత్తి కేంద్రాల పునరుద్ధరణకు చాలా సమయం పడుతుంది. చెప్పవచ్చినదేమింటే శిలాజ ఇంధనాలు ఇంకెంతమాత్రం చవకగా లభించవు; సమృద్ధిగా అసలే లభించవు. విద్యుత్ ఉత్పత్తి వ్యయం ఆర్థికాభివృద్ధికి అయ్యే వ్యయంతో సమానం. ఎందుకంటే వస్తువులను ఉత్పత్తి చేయడానికి, సేవలను రవాణా చేయడానికి, సాంకేతిక పురోగతిని నడిపించడానికి విద్యుత్ ఒక ప్రాథమిక, ప్రత్యామ్నాయం లేని ముడిసరుకు. విద్యుత్ చౌకగా అందుబాటులో ఉన్నప్పుడు పరిశ్రమలు విస్తరిస్తాయి. ఉత్పాదకత పెరుగుతుంది. విద్యుత్ వ్యయాలు అధికంగా ఉన్నప్పుడు ఆర్థిక కార్యకలాపాలు మందగించి వృద్ధి పరిమితమవుతుంది. ఈ పరిస్థితులు ఇంధన భద్రత ప్రణాళికలను పునః రూపొందించుకోవల్సిన ఆవశ్యకతను నొక్కి చెబుతున్నాయి. విద్యుత్ వాహనాలతో సహా హరిత సాంకేతికతల తయారీ సామర్థ్యాన్ని ఇతోధికంగా పెంపొందించుకోవల్సి ఉన్నది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కాలుష్య రహిత ఇంధన వనరులను మరింత సమర్థంగా ఉపయోగించుకోవల్సిన అవసరమున్నది. నిజానికి పలు దేశాలు ఇప్పటికే ఈ విషయంలో శ్రద్ధ చూపుతున్నాయి. అయితే జాతీయ ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే ఈ కాలుష్య రహిత ఇంధన పరివర్తనకు శ్రద్ధ చూపుతున్నాయనేది గమనార్హం. అయితే ఈ అనివార్య ఇంధన పరివర్తన వాతావరణ ఉపశమనం (హరిత గృహ వాయువుల ఉద్గారాలను తగ్గించేందుకు లేదా నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం)కు విశేషంగా దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు. నేనిది రాస్తున్నప్పుడు భవిష్యత్తు ఆశాజనకంగా కన్పించడం లేదు. ప్రపంచ సమాజం తిరోగమిస్తోంది. దశాబ్దాలుగా జీవన ప్రమాణాలలో వచ్చిన మెరుగుదలలు అంతరిస్తున్నాయి. అసమానతలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ సహకారం కృశించిపోతోంది. మన ప్రపంచం దారుణంగా విచ్ఛిన్నమయింది, అనేక విధాలుగా విభజితమయింది. ధరిత్రికి, మానవాళి మనుగడకు వాటిల్లుతోన్న ప్రమాదాన్ని ఉమ్మడిగా ఎదుర్కోవడం ఎలా సాధ్యమవుతుంది.

# ‘మతం’ చిక్కుల్లో వైసీపీ జగన్

**ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు )**

పరాభవ నామ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా లేదని వైసీపీ నిర్వహించిన ఉగాది పంచాంగ పఠనం కార్యక్రమంలో సిద్ధాంతి చెప్పారు. సాధారణంగా రాజకీయ...పరాభవ నామ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా లేదని వైసీపీ నిర్వహించిన ఉగాది పంచాంగ పఠనం కార్యక్రమంలో సిద్ధాంతి చెప్పారు. సాధారణంగా రాజకీయ పార్టీలు నిర్వహించే పంచాంగ పఠనాల్లో పాల్గొనే సిద్ధాంతులు ఏ రోటి కాడ పాట ఆ రోటి కాడ పాడతారన్న అభిప్రాయం ఉంది. అంటే ఆయా పార్టీలను, వాటి అధినేతలను పొగుడుతూ పంచాంగ పఠనాలు సాగుతూ ఉంటాయి. ఇందుకు భిన్నంగా వైసీపీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధాంతి మాత్రం జగన్‌రెడ్డికి ఈ ఏడాది గ్రహబలం అనుకూలంగా లేదని చెప్పారు. సదరు సిద్ధాంతి చెప్పిన దాంట్లో నిజం ఎంత ఉందో తెలియదుకానీ, ఆయన చెప్పిన దానికి అనుగుణంగా రెండు పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు పరిణామాలూ జగన్‌రెడ్డికి రాజకీయంగా అంతో ఇంతో నష్టం కలిగించేవే! మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌రెడ్డిని చుట్టుముడుతున్నాయి. ఈ వివాదాల్లోంచి జగన్‌రెడ్డిని బయటపడేసేందుకు ఆయన మద్దతుదారులు తమ వంతు ప్రయత్నాలు మొదలెట్టారు. జగన్‌రెడ్డిలో మచ్చుకైనా కనిపించని గుణాలను ఆయనకు ఆపాదించే దుస్సాహసాలు చేస్తున్నారు. దాతృత్వంలోగానీ, కుటుంబ విలువలను పాటించడంలోగానీ వర్తమాన రాజకీయాలలో జగన్‌రెడ్డికి మరొకరు సాటిరారని ప్రచారం చేస్తున్నారు. దాతృత్వంలో కర్ణుడు కూడా జగన్‌తో సరితూగలేరని చాటిచెప్పే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంకా నయం, సకల గుణాభిరాముడు ఆ శ్రీరామచంద్రుడు కూడా జగన్ ముందు దిగదుడుపే అని చెప్పే ప్రయత్నం చేయలేదు. అయితే సిద్ధాంతి చెప్పినట్టుగా జగన్‌రెడ్డికి గ్రహస్థితి అనుకూలంగా లేదని భావించేలా ఆయన తల్లి విజయలక్ష్మి తాజాగా ఒక లేఖ విడుదల చేశారు. తాను సంతకం చేసిన సదరు లేఖ ఒరిజినల్ కాదని వైసీపీ వాళ్లు ప్రచారం చేసే అవకాశం ఉన్నందున ఆమె తన లేఖను నోటరీ చేయించారు. ఇదొక అరుదైన సంఘటన! విజయలక్ష్మి విడుదల చేసిన ఆ లేఖలో ఆస్తుల పంపకం గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2009లో రాజశేఖరరెడ్డి మరణించేవరకు తమకు ఉన్న ఆస్తులు అన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె ఆ లేఖలో స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం జరగలేదని, మొత్తం ఆస్తులను జగన్, షర్మిల పిల్లలు నలుగురికీ సమానంగా పంచాలన్నది రాజశేఖరరెడ్డి ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఇది వైఎస్ ఆదేశమని కూడా ఆమె చెప్పుకొచ్చారు. ఇదే విషయాన్ని వైసీపీలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి కూడా చెబుతుండేవారు. ‘ఆస్తులన్నీ జగన్ పేరిట పెడితే ఎలా? షర్మిలకు అన్యాయం జరగకూడదు’ అని రాజశేఖరరెడ్డి తనతో అనేవారని ఆయన చెప్పారు. ‘ముందు ఇలాగే కానివ్వండిఅన్నీ సర్దుకున్నాక జగన్ నుంచి షర్మిలకు గిఫ్ట్‌గా ఆస్తులను బదిలీ చేయిస్తాను’ అని తాను రాజశేఖరరెడ్డికి నచ్చజెప్పానని కూడా విజయసాయిరెడ్డి చెప్పేవారు. అన్నా చెల్లెళ్ల మధ్య కుదిరిన ఎంవోయూ ప్రకారం అందులో పేర్కొన్న ఆస్తులన్నీ షర్మిలకు చెందాలని, నిజానికి ఎంవోయూలో షర్మిలకు పంచిన ఆస్తులు తక్కువేనని, బెంగళూరు సమీపంలోని యలహంకలోని భూమి కూడా షర్మిలకే చెందుతుందని విజయలక్ష్మి తేల్చి చెప్పారు. ఆస్తుల పంపకం విషయంలో జగన్‌రెడ్డి ఇప్పటివరకు తన మేనల్లుడు, మేనకోడలికి అన్యాయం చేశాడని, ఎప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నానని ఆమె తన లేఖలో పేర్కొన్నారు. ‘ఆస్తుల పంపకం జరగనే లేదు. షర్మిలకు ఇచ్చామని చెబుతున్న ఆస్తుల వంటివి జగన్‌రెడ్డి పేరిట కూడా ఉన్నాయి. ఇది ఆస్తి పంపకం కాదు. నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుక్కి కూడా తెలుసు’ అని ఆమె అన్నారు. గోబెల్స్ ప్రచారం చేయడానికి మీరెవరు అని జగన్‌రెడ్డి మద్దతుదారులను ఆమె ప్రశ్నించారు. ‘మీరు ఎంత కాదన్నా దేవుడి న్యాయమే న్యాయం! అసత్యాల ప్రచారం మానుకోవాలని రాజశేఖరరెడ్డి భార్యగా చేతులు జోడించి అడుగుతున్నాను’ అని ఆమె తన లేఖలో పేర్కొన్నారు. కుటుంబ విలువలు, దాతృత్వంలో జగన్‌రెడ్డి తనకు తానే సాటి అయితే



ఈ ఆస్తుల వివాదం ఎందుకు ఉత్పన్నం అవుతున్నది అన్న ప్రశ్నకు సమాధానం కావాలి కదా! అప్పుల నుంచి ఆస్తులదాకా... నిజానికి 2004లో రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చే నాటికి ఆ కుటుంబానికి ఇన్ని ఆస్తులు లేవు. “సండూరు పవర్ ప్రాజెక్టుకోసం 5 కోట్ల రూపాయలు కావాలని జగన్‌రెడ్డి అడుగుతున్నాడు ఎలా సర్దుబాటు చేయాలో తెలియడం లేదు” అని పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాజశేఖరరెడ్డి తన వద్ద చెప్పుకున్నారని రాజంపేట ఎంపీగా ఉండిన సాయిప్రతాప్ ఒక సందర్భంలో చెప్పారు. ఈ సందర్భంగా ఇంకో విషయమూ చెప్పుకోవాలి. 2004లో ఎన్నికలు ముగిసిన తర్వాత రాజశేఖరరెడ్డి ఢిల్లీలో సోనియాగాంధీని కలిశారు. ఆ తర్వాత బొత్స సత్యనారాయణతో మాట్లాడుతూ, ‘ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేను ముఖ్యమంత్రిని కాలేకపోతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకోవలసి వస్తుంది’ అని రాజశేఖరరెడ్డి తన ఆవేదనను వెలిబుచ్చారు. అంటే ఇప్పుడు వివాదంలో ఉన్న ఆస్తులేవీ అప్పుడు లేవు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే ఆ కుటుంబానికి ఆస్తులు కొండల్లా పెరిగాయి. అవే ఆస్తులు ఇప్పుడు కుటుంబంలో చిచ్చు పెడుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖరరెడ్డి అవినీతి గురించి చెన్నయ్‌లోని అమెరికా రాయబార కార్యాలయంలో కాన్సులర్‌గా పనిచేసిన డేవిడ్ హోపర్ అమెరికా ప్రభుత్వానికి పంపిన ఈ మెయిల్స్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. అప్పట్లో సంచలనం సృష్టించిన వికీలీక్స్ వల్ల ఈ వ్యవహారం వెలుగుచూసింది. 2007 అక్టోబర్‌లో డేవిడ్ సదరు ఈ మెయిల్స్ పంపారు. నీటిపారుదల, గృహ నిర్మాణ రంగాలలో అవినీతి తారా స్థాయికి చేరిందని, ఈ అవినీతి వల్ల ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలన్న నిర్ణయాలను అమెరికా కంపెనీలు తీసుకోకపోవడం ఉత్తమమని డేవిడ్ స్పష్టం చేశారు. ‘భారతదేశంలో ప్రజలకు అవినీతి అలవాటైపోయింది. రాజకీయ నాయకుల అవినీతిని ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాల నుంచి తమకు ఉచితాలు అందితే చాలు అనుకొనే స్థితిలో ఉన్నారు. ఉచితాల కారణంగా రాజశేఖరరెడ్డి అవినీతిపై చంద్రబాబు చేస్తున్న ఆరోపణలను ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదు. రాజశేఖరరెడ్డి ఈ విషయాన్ని బలంగా నమ్మడం వల్లనే అవినీతికి హద్దూ అదుపూ లేకుండా పోతున్నది’ అని డేవిడ్ సెప్టెంబర్‌లో పంపిన మరో ఈమెయిల్‌లో పేర్కొన్నారు. ఈ విషయాలను తెలుసుకున్న అప్పటి అమెరికా అధ్యక్షుడు బుష్ నిర్ఘాంతపోయారని వికీలీక్స్ పేర్కొంది. రాజశేఖరరెడ్డి హయాంలో జరిగిన అవినీతితో తనకు ఏమి సంబంధం అని జగన్‌రెడ్డి సీబీఐ అధికారులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ప్రస్తావించడం గమనార్హం! దాదాపు ఇరవై ఏళ్ల క్రితం అమెరికా కాన్సులర్ తన లేఖలో పేర్కొన్నట్టు మన దేశంలో రాజకీయ నాయకుల అవినీతిని ప్రజలు పట్టించుకోవడం లేదు. పట్టించుకొనే పరిస్థితే ఉంటే అవినీతి మార్గాలలో అంతులేని సంపదను పోగేసుకున్న జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగలరా? అయితే, ఎప్పటికైనా పాపం పండుతుంది అని అంటారు. ఇప్పుడు అవే అక్రమ ఆస్తుల కోసం కుటుంబ సభ్యులు వీధి పోరాటాలకు, న్యాయ పోరాటాలకు దిగారు.జగన్ విలువలు... ఇక్కడ రాజశేఖరరెడ్డి గురించి ఒక విషయం చెప్పుకోవాలి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఒక కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థికి ఫలానా మొత్తాన్ని సమకూర్చవలసిందిగా తన సహచరుడికి చెప్పారు. ఆ సహచరుడు అంత మొత్తమా? అని నోరు వెళ్లబెట్టగా, మనమేమైనా మట్టి పనులు చేసి సంపాదించామా? అని రాజశేఖరరెడ్డి అన్నారట! అంటే, అడ్డదారుల్లో పోగేసుకున్న సొమ్ము విషయంలో రాజశేఖరరెడ్డి ఉదారంగా ఉండేవారన్నమాట! ఈ ఉదారత చెల్లికి ఆస్తుల పంపకం విషయంలో జగన్‌రెడ్డిలో లోపించడమే వివాదానికి కారణం! అవినీతిని ప్రజలు పట్టించుకోవడం లేదన్నది వాస్తవమే అయినా కుటుంబ విలువలు, దాతృత్వం విషయంలో

జగన్‌రెడ్డి నైజాన్ని ప్రజలు ఆమోదించడం లేదు. అతనేమిటో తెలిసిపోవడం వల్లనే గత ఎన్నికల్లో పదకొండు సీట్లకే పరిమితం చేశారు. సంక్షేమ పథకాల మాటున అవినీతిని కప్పిపుచ్చుతున్నప్పటికీ కుటుంబంలో తలెత్తిన వివాదాలు మాత్రం జగన్‌రెడ్డికి రాజకీయంగా నష్టం చేశాయి. జగన్‌రెడ్డిలో ఉదార మనస్తత్వం ఉండి ఉంటే వేల కోట్ల సంపదను నేనొక్కడినే ఏం చేసుకుంటాను అని భావించి చెల్లికి పంచి ఇచ్చేవారు. ఇందుకు విరుద్ధంగా తన మనుషులతో ఆస్తుల గురించి మాట్లాడిస్తున్నారు. ‘కుటుంబపరమైన విభేదాలతో వైసీపీ నాయకులకు ఏం సంబంధం?’ అన్న షర్మిల ప్రశ్నలో హేతుబద్ధత ఉంది. కుటుంబ గొడవలతో పాటు వివేకానంద రెడ్డి హత్య ఉదంతం కూడా జగన్‌రెడ్డి నిజ స్వరూపాన్ని ప్రజల ముందు ఉంచింది. అయినా విలువలు, విశ్వసనీయత గురించి జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకొంటూనే ఉంటారు. మతం... అభిమతం! ఈ కుటుంబ కథాచిత్రాన్ని కాసేపు అటుంచితే, మతపరమైన అంశాలు కూడా జగన్‌రెడ్డిని చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జగన్‌రెడ్డి హిందూ మతానికి వ్యతిరేకం అన్న భావన మెజారిటీ హిందువులలో ఏర్పడటంతో ఆయన రాజకీయ ప్రత్యర్థులు రంగంలోకి దిగి ఆయనను క్రైస్తవ మతవాదిగా ప్రచారం చేయడం మొదలెట్టారు. దీని నుంచి బయటపడటానికై గతంలో ఎన్నడూ లేని విధంగా సతీసమేతంగా జగన్ గుళ్లూ గోపురాలూ తిరుగుతున్నారు. ఉగాది పండుగరోజు పంచాంగ పఠనం కార్యక్రమంలో పాల్గొన్న జగన్‌రెడ్డి భార్య భారతిరెడ్డి కొత్తగా పాపిట సిందూరం పెట్టుకున్నారు. ఇలా పాపిట్లో సిందూరం పెట్టుకోవడం ఫక్తు హిందూ సంప్రదాయం. రాజకీయ అవసరాలకోసం మనసుకు ఇష్టం లేని పనులు చేయాల్సిన కష్టం భారతి రెడ్డికి రావడం విషాదం. తమ నాయకుడికి హిందువులు దూరం కాకూడదన్న ఉద్దేశంతో జగన్‌రెడ్డి దంపతులు గుళ్లకు వెళ్లిన ఫొటోలను ముద్రించిన కరపత్రాలను ఆయన బంటులు పంపిణీ చేస్తున్నారు. మన దేశంలో హిందూ ముస్లింల మధ్య ఘర్షణలు జరగడం తెలిసిందే. హిందూ క్రైస్తవుల మధ్య ఘర్షణలు జరిగిన సంఘటనలు పెద్దగా లేవు. ఆంధ్రప్రదేశ్‌లో హిందువులు, క్రైస్తవుల మధ్య సఖ్యత ఉండేది. జగన్‌రెడ్డి రాజకీయ రంగప్రవేశం తర్వాత క్రైస్తవులు, ముఖ్యంగా దళిత క్రైస్తవులు ఆయనకు ఓటు బ్యాంకుగా మారారు. అధికారంలో ఉన్నప్పుడు దళిత క్రైస్తవులను జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాలకోసం గరిష్ఠంగా వాడుకున్నారు. దళిత పాస్టర్లు కూడా జగన్‌రెడ్డి తరపున రాజకీయ ప్రచారాలు నిర్వహించేవారు. ఇప్పటికీ జగన్‌రెడ్డి పర్యటనల సందర్భంగా కొందరు దళిత క్రైస్తవుల హడావిడి ఎక్కువగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో క్రైస్తవులకి, మిగతా రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా కూటమి పార్టీలకు మధ్య అంతరం అమాంతం పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పు జగన్‌రెడ్డికి అశనిపాతం అయింది. మిగతా అన్ని మీడియా సంస్థలు ఈ తీర్పును ప్రధాన వార్తను చేసి ప్రచురించగా, జగన్‌రెడ్డి సొంత మీడియాలో మాత్రం ఆ తీర్పుకు తగిన చోటు లభించలేదంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. జన్మతః దళితులు అయినవారు క్రైస్తవ మతం స్వీకరిస్తే ఎస్సీలుగా హక్కులు, ప్రయోజనాలు పొందలేరని సుప్రీంకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఎస్సీలుగా హక్కులు పొందుతారని స్పష్టం చేసింది. దళితులు ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువమంది దళితులు క్రైస్తవ మతం స్వీకరించి ఆచరిస్తున్నారు. అయితే రిజర్వేషన్లతో పాటు సంబంధిత చట్టాల కింద ఇతర ప్రయోజనాలు పొందేందుకు తాము క్రైస్తవులమని అధికారికంగా ప్రకటించుకోవడం లేదు. శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు తాను హిందువునే అని నిండుసభ సాక్షిగా ప్రకటించుకోవడమే ఇందుకు నిదర్శనం. దళితులు తమను తాము క్రైస్తవులుగా ప్రకటించుకుంటే బీసీలుగా మారిపోతారు. ఆ కోటా కిందే రిజర్వేషన్లు పొందుతారు. ఈ కారణంగానే, ఏసు మాత్రమే నిజమైన దేవుడు అని ప్రకటించుకుంటూనే తాము హిందువులమని చెప్పుకుంటున్నారు. పేరులో క్రిస్టియానిటీ కనిపిస్తున్నప్పటికీ రికార్డులలో హిందువులుగానే చలామణి అవుతున్నారు.ఇప్పటివరకు ఇది జగన్‌రెడ్డికి అనుకూలించింది.

## యాదాద్రిలో టీఆర్‌పీ శంఖారావం

- బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యమన్న తీన్మార్ మల్లన్న
- యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం
- టీఆర్‌పీలో భారీగా చేరికలు.. శ్రేణుల్లో ఉత్సాహం
- రాష్ట్రంలో ఎగిరేది మన జెండానే అని మల్లన్న ధీమా

**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు )**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు సమరోత్సాహంతో సమావేశమయ్యాయి. జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ ముఖ్య నాయకుల సమావేశానికి పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు సన్నద్ధం కావాలని, గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని మల్లన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం ఈ సమావేశంతో ఒక్కసారిగా రాజకీయ సందడిగా మారింది. ఈ సమావేశం సాక్షిగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు కీలక నాయకులు తమ అనుచరులతో కలిసి టీఆర్‌పీలో చేరారు. జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు గారి సమక్షంలో తీన్మార్ మల్లన్న గారు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఇతర పార్టీల నుండి భారీగా చేరికలు ఉండటం వల్ల జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూరిందని, ఇది తమ విజయానికి తొలి మెట్టు అని పార్టీ శ్రేణులు ఉత్సాహం వ్యక్తం చేశాయి. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తీన్మార్ మల్లన్న నాయకత్వంపై నమ్మకంతోనే తాము పార్టీలో చేరుతున్నట్లు నూతన నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన తీన్మార్ మల్లన్న గారు, బీసీలకు రాజ్యాధికారం సాధించడమే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏకైక లక్ష్యం అని నొక్కి చెప్పారు. దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలను ఓటు బ్యాంకుగా వాడుకున్న పార్టీలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. సంఖ్యా బలం ఉన్న బీసీలు ఏకతాటిపైకి వచ్చి తమ వాటాను తాము సాధించుకోవాలని కోరారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, బీసీల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ పార్టీ ఉద్దేశమని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం టీఆర్‌పీతోనే సాధ్యమవుతుందని ఆయన పునరుద్ఘాటించారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మల్లన్న హెచ్చరించారు. జిల్లా నాయకులంతా రాష్ట్ర నాయకత్వంతో జిల్లా నాయకత్వంతో పరిపూర్ణ సమన్వయం కలిగి ఉండాలని సూచించారు. సమిష్టి నిర్ణయాలు, క్షేత్రస్థాయి పోరాటాలే పార్టీని గెలుపు తీరాలకు చేరుస్తాయని చెప్పారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర రాజకీయ యవనికపై ఎగిరేది తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండానే అని ఆయన అత్యంత ఆత్మవిశ్వాసంతో ప్రకటించారు. ప్రజల ఆశీస్సులు తమ పార్టీకి మెండుగా ఉన్నాయని, అధికార మార్పిడి తథ్యమని జోస్యం చెప్పారు. ఈ భారీ బహిరంగ సమావేశంలో పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు, జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జ్లు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్టీ పటిష్టంగా ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా హిత కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు తెలిపారు. సమావేశం విజయవంతం కావడంతో నాయకుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మల్లన్న పర్యటనతో జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నాం:

**కోదాడ ఏప్రిల్ 18 ( పల్లె వెలుగు )**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుబుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అలాగే పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, గ్రామాలలో పాశుధ్య పనులు చేపట్టడం. ఈ నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకి అందించేందుకు జిల్లా యంత్రంగం కృషి చేస్తుందన్నారు. మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com